జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

నిజామాబాద్ | శనివారం 11 జూలై 2026 | సంపుటి : 16 | సంచిక : 153 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం విశేషం: ప్రపంచ జనాభా దినోత్సవం, సూర్యోదయం: 5:33 । సూర్యాస్తమయం: 6:32 చద్రోదయం: 2:59 । చంద్రాస్తమయం: 3:29 , తిథి: బహుళ ద్వాదశి రా. 11:24 వరకు, తదుపరి త్రయోదశి నక్షత్రం: కృత్తిక ఉ. 8:40 వరకు, తదుపరి రోహిణి, యోగం: గండ రా. 11:06 వరకు, తదుపరి వృద్ధి కరణం: కౌలవ మ. 12:35 వరకు, తదుపరి తైతుల రా. 11:24 వరకు, తదుపరి గరజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో

# లక్ష్యాలు తప్పనిసరిగా సాధించాలి

**ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి**

**అన్ని పీహెచ్‌సీల పర్యవేక్షణ సిబ్బందితో సమీక్ష సమావేశంలో డీఎంహెచ్‌వో డా. జె. వెంకటి**



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 10 (ప్రజా జ్యోతి):**
జిల్లాలో అమలవుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా సకాలంలో పూర్తి చేసి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్‌వో) డా. జె. వెంకటి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల () పర్యవేక్షణ సిబ్బందితో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో అమలవుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతి, సేవల నాణ్యత, లక్ష్యాల సాధనపై సమగ్రంగా సమీక్షించిన డీఎంహెచ్‌వో, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. సమావేశంలో మాతా–శిశు ఆరోగ్యం, కుటుంబ నియంత్రణ, సాధారణ టీకాల కార్యక్రమం (), క్షయవ్యాధి నిర్మూలన కార్యక్రమం (), మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా నియంత్రణ, రక్తహీనత నివారణ, అసంక్రమిత వ్యాధుల () స్క్రీనింగ్, ఆయుష్మాన్ భారత్––ఆరో గ్య ం వెల్‌నెస్ కేంద్రాల సేవలు, చట్టం అమలు, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం (), హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రేషన్ (), వ్యాధుల నిఘా కార్యక్రమం

- మిగతా 2లో

# విద్యార్థుల మానసిక ఆరోగ్యం, హాస్టల్ సంక్షేమంపై ప్రత్యేక దృష్టి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి ప్రతినిధి, జూలై 10 (ప్రజా జ్యోతి):**
విద్యార్థుల మానసిక ఆరోగ్యం, హాస్టళ్లలో సంక్షేమం, హోమ్‌సిక్ సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం క్యాంపు కార్యాలయం నుంచి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను ముందుగానే గుర్తించి సకాలంలో పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో జూనియర్, సీనియర్ విద్యార్థులతో పీర్ గ్రూపులను ఏర్పాటు చేసి, విద్యార్థుల ప్రవర్తన, మానసిక స్థితి, ఒత్తిడి లక్షణాలను ఎప్పటికప్పుడు గమనించాలని తెలిపారు. మానసిక సమస్యలు ఎదుర్కొంటున్న విద్యార్థులను సహచరులే గుర్తించి సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. సాయంత్రం వేళల్లో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వినోదాత్మక చర్చలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించి సానుకూల దృక్పథాన్ని పెంపొందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం తొలి మూడు నెలల పాటు కొత్తగా చేరిన విద్యార్థులకు స్నేహపూర్వక వాతావరణం కల్పించి, హాస్టల్ జీవనానికి అలవాటు పడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ప్రిన్సిపల్స్, వార్డెన్లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, గురుకుల నిర్వాహకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ విద్యార్థుల సమస్యలను ముందుగానే గుర్తించి వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ఎన్.వై. గిరి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హ ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలి





- ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత
- తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్
- ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలంటే ప్రజల సహకారం అత్యవసరం
- గ్రామాలు, వార్డుల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

# జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**జూలై 31 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు**

**నవంబర్ 28న ప్రవేశ పరీక్ష –– జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



**కామారెడ్డి, ప్రతినిధి జూలై 10 (ప్రజాజ్యోతి):**
జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో లి2027––28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించే జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ (జెఎన్వీఎస్టీ––2027)లికు అర్హులైన విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026 చివరి తేదీ అని పేర్కొన్నారు. అభ్యర్థులు జవహర్ నవోదయ విద్యాలయ సమితి అధికారిక వెబ్‌సైట్ ద్వారా లేదా సీబీఎస్ఈ ఐటీఎంఎస్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ప్రవేశ పరీక్షను నవంబర్ 28, 2026న జిల్లాలో ఏర్పాటు చేసే నిర్ణీత పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

జిల్లాలోని అర్హులైన విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు విస్తృత ప్రచారం నిర్వహించి ప్రతి అర్హ విద్యార్థి దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# సర్ ప్రక్రియ కార్యక్రమం చాలా వేగంగా నడుస్తుంది

బోధన్ఆర్డీవో శ్రీమతి ఎం. విజయ కుమారి..



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మోహన్ బోధన్...** బోధన్ శాసన సభ (012) నియోజకవర్గం లో ని దీూా లు అయినటువంటి శ్రీమతి సునంద (గ్రా. చీశీ. 09, రాంపూర్) మరియు ఏ. అనసూయ (గ్రా. చీశీ. 18, బందార్పల్లి) ల ను ాన×=-2026 లో గల డిజిటైజేషన్ ప్రక్రియ లో 100% పురోగతి సాధించినందుకు, అభినందించటం జరిగింది. ఈ సందర్భంగా, =ఖూ ఆఫీస్ పరిపాలన అధికారి శ్రీ ఈ. సాయిలు గారు, బోధన్ తహసీల్దార్ శ్రీ పీ. విఠల్ గారు, జూ×జ నాయిబ్ తహశీల్దార్ శ్రీమతి నాగమణి గారు, సీనియర్ అసిస్టెంట్ శ్రీమతి సుశీల గారు, బోధన్ మండల ప్రణాళికా మరియు గణాంకాల అధికారి శ్రీ అశోక్ గారు, ఆపరేటర్ శ్రీ ముస్తఫా గారు పాల్గొని, శ్రీమతి సునంద మరియు శ్రీమతి అనసూయ ల సేవలను అభినందించటం జరిగింది ఈ సందర్భంగా సునంద మరియు అనసూయ గార్లు మాట్లాడుతూ, తమ పోలింగ్ స్టేషన్ పనులు 100% పూర్తి అయిపోయాయి అని విశ్రమించకుండా, మిగితా దీూా ల కు సహాయం అందిస్తాం అని పేర్కొన్నారు. పురోగతి తక్కువ గా ఉన్న తమ తోటి దీూా ల కి సహాయం అందించి; ాన×=-2026 ప్రక్రియ లో భాగంగా, ప్రభుత్వానికి తమ వంతు సహకారం అందించటం లో ముందుంటాం అని =ఖూ గారి తో చెప్పారు.

# బోధన్ శివాలయ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్ పటేల్..



**ప్రజా జ్యోతి బోధన్ జూలై 10.** బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రవేశ్వర శివాలయంలో నూతన చైర్మన్ గా లక్ష్మణ్ పటేల్ శుక్రవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు స్థానిక ప్రజా ప్రతినిధులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కృషి చేస్తానని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తానని ప్రత్యేక చర్యలు చేపడతానని తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహర్ ఉందన్ బోధన్ మున్సిపల్ చైర్మన్ పద్మశరత్ రెడ్డి పిసిసి డెలివరీ గంగ శంకర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరిగింది

# న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం

సీనియర్ న్యాయవాదులకు సన్మానం

యువ న్యాయవాదులకు విలువైన సూచనలు




**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి):** భారతీయ న్యాయవాద పరిషత్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే గురుపూజోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక బార్ అసోసియేషన్ హాలులో ఘనంగా నిర్వహించారు. న్యాయవాద వృత్తిలో విశిష్ట సేవలు అందించిన సీనియర్ న్యాయవాదులు శంకర్ రెడ్డి, జగన్నాథం, రమేష్ చంద్, వెంకట్రామిరెడ్డి, రత్నాకర్ రావులను శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ న్యాయవాద వృత్తి అనేది కేవలం ఉపాధి మార్గం మాత్రమే కాకుండా సమాజానికి న్యాయం అందించే పవిత్రమైన బాధ్యత అని పేర్కొన్నారు. ప్రతి న్యాయవాది రాజ్యాంగ విలువలను, నైతిక ప్రమాణాలను కాపాడుతూ నిజాయితీతో వృత్తిని నిర్వహించాలని సూచించారు. యువ న్యాయవాదులు నిరంతరం న్యాయశాస్త్రంపై అధ్యయనం చేస్తూ, సీనియర్ల అనుభవాలను ఆదర్శంగా తీసుకొని వృత్తిలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గురువులను గౌరవించడం భారతీయ సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని, న్యాయవాద వృత్తిలో సీనియర్ల మార్గదర్శకత్వం ఎంతో విలువైనదని పలువురు వక్తలు పేర్కొన్నారు. సీనియర్ న్యాయవాదుల సేవలను గుర్తిస్తూ వారిని సన్మానించడం ద్వారా యువతలో గురుభక్తి, వృత్తి పట్ల అంకితభావం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బి. నారాయణ, జనరల్ సెక్రటరీ బి. సురేందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా కోర్టు ప్రభుత్వ న్యాయవాది (జీపీ) శ్యాం గోపాల్ రావు, న్యాయవాద పరిషత్ అధ్యక్షుడు బి. దామోదర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ సంతోష్ శర్మ, ఉపాధ్యక్షుడు సందీప్ రెడ్డి, న్యాయవాద పరిషత్ సభ్యులు, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, సీనియర్ న్యాయవాదులకు ఘన సన్మానం నిర్వహించడం అందరినీ ఆకట్టుకుంది. గురుపూజోత్సవం సందర్భంగా న్యాయవాద వృత్తి ఔన్నత్యం, గురువుల పట్ల గౌరవ భావం, వృత్తి నైతిక విలువలపై జరిగిన చర్చలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# పేదలకు గొప్ప వరం సీఎం సహాయనిధి

రోడ్డు ప్రమాద బాధితుడికి రూ.52 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ గౌడ్



**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) పథకం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు గొప్ప వరంగా నిలుస్తోందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మాందాపూర్ గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న పెద్దమ్మల అశోక్కు మంజూరైన రూ.52 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును ఆయన బాధితుడి నివాసానికి వెళ్లి అందజేశారు. కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడిన అశోక్ వైద్య చికిత్స కోసం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయగా, ప్రభుత్వం రూ.52 వేల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాగరాజ్ గౌడ్ గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి నేరుగా బాధితుడి ఇంటికి వెళ్లి చెక్కును అందజేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేక మంది నిరుపేదలకు అత్యవసర వైద్య ఖర్చుల భారం తగ్గుతోందని తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ ప్రవేశపెట్టిన కొత్త విధానంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా బాధితుల ఇంటికే వెళ్లి అందజేయడం అభినందనీయమని నాగరాజ్ గౌడ్ పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువయ్యే ఈ విధానం ద్వారా ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చెక్కు అందుకున్న బాధితుడు పెద్దమ్మల అశోక్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, ప్రమాదం కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధి తమకు ఎంతో ఊరటనిచ్చిందన్నారు. తమ ఇంటికే వచ్చి చెక్కు అందజేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, జిల్లా కాంగ్రెస్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రోడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద రాజిరెడ్డి, చింతకుంట రాజు రెడ్డి, రంగు శ్రీనివాస్, చింతర్ల రాజిరెడ్డి, బొంద శివ, శ్యామ్ లాల్, వడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి అర్హ ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలి





**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి):** ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటరే మూలస్తంభమని, ప్రతి అర్హ పౌరుడు తన ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే కీలకమైన ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు.

శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం కామారెడ్డిలోని బిలాల్ మజీద్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ఆ హక్కును కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించి, నమోదు కాని వారు వెంటనే నమోదు చేసుకోవాలని, వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సవరణ చేయించుకోవాలని సూచించారు.

ఎస్ఐఆర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలో ఉన్న లోపాలను సరిదిద్ది, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని అధికారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలను సమర్పించి నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే ఇప్పటికే ఓటరు జాబితాలో పేర్లు ఉన్న వారు తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ధృవీకరించుకోవాలని, పేరు తొలగిపోయినా లేదా తప్పులు ఉన్నా వెంటనే సరిదిద్దించుకోవాలని కోరారు. ఓటరు జాబితా పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండాలంటే ప్రతి పౌరుడి సహకారం అవసరమని షబ్బీర్ అలీ తెలిపారు. గ్రామాలు, వార్డులు, కాలనీల స్థాయిలో ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి ఒక్క అర్హ ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చూడాలని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, యువజన సంఘాలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య బలోపేతానికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, ఓటు హక్కును వినియోగించుకోవడమే కాకుండా, దానిని పరిరక్షించుకోవడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో ప్రజలు చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అడిషనల్ కలెక్టర్ (ఆర్డీవో) డీవై గిరి, ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజగౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య లేకుండా మౌలిక వసతుల అభివృద్ధి



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జూలై 10** నిజామబాద్ జిల్లా భీంగల్ పట్టణంలో 8వ వార్డులో బోర్‌వెల్‌కు భూమి పూజ పట్టణంలోని 8వ వార్డులో మున్సిపల్ 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో ఏర్పాటు చేయనున్న బోర్‌వెల్ పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి బోదిరే నాగమణి స్వామి కొబ్బరికాయ కొట్టి బోర్‌వెల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా మౌలిక వసతుల అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ సంటి లతా నర్సయ్య,స్థానిక కౌన్సిలర్ సందీప్, సతీష్, అనంతరావు, సంగ్య నాయక్,సాయిబాబా,వాక మహేష్ వార్డు ప్రజలు, స్థానిక నాయకులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. బోర్‌వెల్ ఏర్పాటు ద్వారా వార్డు ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**రెంజల్,జూలై 10 (ప్రజాజ్యోతి):** జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రెంజల్ మండల అభివృద్ధి కార్యాలయం లో ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు నులిపురుగుల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ ఆల్బెండజోల్ మాత్రల ప్రాముఖ్యతను వివరించారు. ఈ నెల 13వ తేదీన మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కడుపులో నులిపురుగులు ఉంటే కడుపు నొప్పి, విరేచనాలు, వికారం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపాలు, నులిపురుగుల సమస్యలు నివారించేందుకు ఈ మాత్రలు ఉపయోగపడతాయని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ సాహిస్తా పీర్దోస్,ఆరోగ్య విస్తరణ అధికారి కరిపే రవీందర్, ఎంఈఓ ఆంజనేయులు,, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# వర్షాలు సమృద్ధిగా కురవాలని గ్రామదేవతలకు జలాభిషేకం.



**రెంజల్,జులై 10(ప్రజాజ్యోతి):** రెంజల్ మండల కేంద్రం లోని రెంజల్ గ్రామంలో గ్రామదేవతలకు శుక్రవారం గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో గంగ నీటితో మహాభిషేకం నిర్వహించారు. గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళలు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య గ్రామదేవతలకు గంగనీళ్లతో మహాభిషేకం చేసి సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిరుపతి లలితబుజ్జి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామాభివృద్ధితో పాటు ప్రజలందరికీ శుభం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చీలం మానసరాకేష్ రెడ్డి,బోయి సంఘం అధ్యక్షులు పాముల శంకర్, పిల్లి రాజన్న, అన్నం బాల్ రెడ్డీ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు శేఖర్,రవి,శంకర్, పోశెట్టి, రాజు గ్రామ పెద్దలు యువకులు, మహిళలు,తదితరులతో పాటు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో లక్ష్యాలు తప్పనిసరిగా సాధించాలి

-మొదటిపేజీ తరువాయి

ఆరోగ్య విద్య కార్యక్రమాలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని, ప్రజల్లో ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని డీఎంహెచ్‌వో సూచించారు. ప్రతి ఆరోగ్య కేంద్రంలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించడంతో పాటు ఫీల్డ్ పర్యవేక్షణను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ ఆరోగ్య సేవలు ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఎల్లారెడ్డి డా. సి. నర్సింగ్ చౌహాన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ () డా. జి. రాజు, ప్రోగ్రామ్ ఆఫీసర్ () డా. బి. వెంకటస్వామి, ప్రోగ్రామ్ ఆఫీసర్ () డా. ప్రదీప్, డిప్యూటీ డెమో బి. మహేందర్ రెడ్డి, చలపతి, శ్రీనివాస్ రెడ్డి, సాలమ్మ, కె. జీవన్ (డీపీఎం), శోభ, అశ్విని, సంతోష్ రెడ్డి, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సీహెచ్‌వోలు, హెచ్ఈవోలు, హెల్త్ సూపర్‌వైజర్లు మరియు ఇతర పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు.

# పీఆర్‌సీని వెంటనే ప్రకటించాలి

-- ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను ఆలస్యం చేయొద్దు

హిందీ భాషా పండితుల నిరసన.. టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిమాండ్

హెల్త్ కార్డుల జారీ, సీపీఎస్ రద్దు, ఓపీఎస్ అమలు, 317 బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి



**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** రాష్ట్రంలోని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వేతన సవరణ కమిషన్ (పీఆర్‌సీ) నివేదికను ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని, విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. కామారెడ్డి మండలం గర్గుల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహిస్తున్న హిందీ భాషా శిక్షణా కేంద్రంలో శుక్రవారం భోజన విరామ సమయంలో హిందీ భాషా పండితులు టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో తీవ్ర జాప్యం చేస్తోందన్నారు. పీఆర్‌సీ అమలులో ఆలస్యం కారణంగా ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల సవరణ అత్యవసరమని పేర్కొన్నారు. వెంటనే పీఆర్‌సీ ప్రకటించి బకాయిలతో సహా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ప్రకటించిన హెల్త్ కార్డులను తక్షణమే అందుబాటులోకి తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవి పూర్తిస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు వైద్య చికిత్స కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)ను పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత పొందాలంటే ఓపీఎస్ అమలు తప్పనిసరని పేర్కొన్నారు. అలాగే 2003 డీఎస్సీ ద్వారా నియమితులైన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

317 జీవో వల్ల స్వస్థల జిల్లాలకు దూరంగా పనిచేస్తున్న ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, వారు తమ సొంత జిల్లాల్లోనే సేవలందించేలా స్పష్టమైన మార్గదర్శకాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు. కుటుంబాలకు దూరంగా పనిచేయడం వల్ల ఉపాధ్యాయులు మానసిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనిపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

హిందీ భాషా పండితుల సమస్యలను ప్రస్తావిస్తూ, హిందీ టెట్ పరీక్షలో సంబంధం లేని సోషల్ సబ్జెక్టును చేర్చడం వల్ల అనేక మంది హిందీ పండితులు అర్హత సాధించలేకపోతున్నారని అన్నారు. ఇది హిందీ ఉపాధ్యాయులపై అన్యాయమని, వెంటనే ఈ విధానాన్ని సవరించి ఇన్-సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల ప్రభుత్వం పాఠశాలల విలీనాలు, మూసివేతలపై చేస్తున్న ప్రకటనలు విద్యారంగంలో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన సమయంలో వాటిని బలహీనపరిచే నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలే పేద విద్యార్థులకు ఆశాకిరణమని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలలను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.ల ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని టీపీటీఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఉపాధ్యాయుల హక్కుల కోసం చివరివరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం, సదాశివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ లియాస్, ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, గాంధారి మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్, రాష్ట్రీయ పండిత పరిషత్ కామారెడ్డి జిల్లా బాధ్యులు వంశీధర్, హిందీ ఫోరం జిల్లా అధ్యక్షులు ఇంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సహీంద్రనాథ్, అలాగే కామారెడ్డి జిల్లాలోని ఏడు మండలాలకు చెందిన హిందీ భాషా పండితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమం చివర్లో ప్రభుత్వానికి వినతిపత్రం పంపాలని నిర్ణయించారు.

# 14 ఏళ్ల సేవలకు ఘన వీడ్కోలు

బదిలీపై వెళ్తున్న హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది లలితకు ఘన సన్మానం

గ్రామ ప్రజలకు అక్కచెల్లెలుగా సేవలందించిన లలిత సేవలు చిరస్మరణీయం

భూంపల్లి సర్పంచ్ గైని శ్రీనివాస్

**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి ప్రతినిధి)** ప్రజారోగ్య పరిరక్షణలో విశేష సేవలు అందించిన ప్రభుత్వ ఆరోగ్య శాఖ సిబ్బంది లలిత బదిలీపై మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తుండటంతో కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలో ఆమెకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి భావోద్వేగ వీడ్కోలు పలికారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆరోగ్య సిబ్బంది కలిసి లలిత అందించిన సేవలను కొనియాడుతూ ఆమె భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా భూంపల్లి గ్రామంలో ఆరోగ్య శాఖ సిబ్బందిగా లలిత అంకితభావంతో సేవలందించారని అన్నారు. ఉద్యోగాన్ని కేవలం విధిగా కాకుండా సామాజిక బాధ్యతగా భావించి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రాత్రింబవళ్లు కృషి చేశారని కొనియాడారు. గ్రామంలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా ప్రతి కుటుంబాన్ని తన కుటుంబంగా భావించి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఆమె ప్రత్యేకత అని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరికి ఏ ఆరోగ్య సమస్య వచ్చినా ముందుగా గుర్తుకు వచ్చేది లలితేనని, ప్రజలకు వైద్య సేవలు అందించడమే కాకుండా వారికి ధైర్యం చెప్పి సరైన చికిత్స అందేలా మార్గనిర్దేశం చేశారని చెప్పారు. గ్రామ ప్రజలతో ఆమె ఏర్పరచుకున్న అనుబంధం ఉద్యోగానికి మించి మానవీయ విలువలకు నిదర్శనమని సర్పంచ్ పేర్కొన్నారు. వర్షాకాలం ప్రారంభమైన ప్రతిసారి గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధుల నివారణపై విస్తృత అవగాహన కల్పించారని గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు. ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూడాలని, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, తాగునీటి పాత్రలకు మూతలు తప్పనిసరిగా పెట్టాలని, ఆరుబయట మలవిసర్జన చేయకూడదని, భోజనం చేసే ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, వండిన ఆహారంపై ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె నిరంతరం సూచనలు చేసేవారని తెలిపారు. అంతేకాకుండా ప్రతి బుధవారం భూంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వృద్ధులు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని గ్రామ ప్రజలను ప్రోత్సహించేవారని చెప్పారు. ఆమె చొరవతో గ్రామంలో అనేక ఆరోగ్య కార్యక్రమాలు విజయవంతమయ్యాయని, పరిశుభ్రతపై ప్రజల్లో మంచి అవగాహన ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. లలిత గ్రామ ప్రజలకు కేవలం ఆరోగ్య కార్యకర్త మాత్రమే కాదని, ఒక అక్కగా, చెల్లెలుగా, వదినగా, కుటుంబ సభ్యురాలిగా ప్రతి ఇంటితో మమేకమయ్యారని గ్రామస్తులు భావోద్వేగంతో చెప్పారు. గ్రామంలో చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఆమెను ప్రేమతో ఆదరించేవారని, ఆమె పేరు తెలియని వ్యక్తి భూంపల్లిలో లేరని అన్నారు. లలిత సేవలను కొనియాడుతూ గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఆమె ధైర్యసాహసాలు, సేవా దృక్పథం చాకలి ఐలమ్మ, రాణి రుద్రమదేవి వంటి మహిళా స్ఫూర్తిని గుర్తు చేస్తాయని అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఇంటింటికీ వెళ్లి సేవలందించడం నిజమైన ప్రజాసేవ అని కొనియాడారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఏఎన్ఎం సంగీత, ఆశా కార్యకర్తలు, గ్రామ మహిళలు, ప్రజాప్రతినిధులు కలిసి లలితను శాలువాతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ, లలిత బదిలీ కావడం గ్రామానికి తీరని లోటని, ఆమె చెప్పిన ఆరోగ్య సూచనలు ఎప్పటికీ పాటిస్తామని, ఆమె సేవలు భూంపల్లి గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని భావోద్వేగంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సునంద, ఏఎన్ఎం సంగీత, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లలితకు ఘనంగా వీడ్కోలు పలికి ఆమె భవిష్యత్ సేవలకు శుభాకాంక్షలు తెలిపారు.





# బిచ్కుంద ప్రభుత్వ ఐటీఐలో జూలై 13న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్షిప్ మేళా

యువతకు ఉపాధి అవకాశాల సువర్ణావకాశం

ప్రిన్సిపాల్ జి. ప్రమోద్ కుమార్

**కామారెడ్డి ప్రతినిధి జూలై 11 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన లిలిప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్షిప్ మేళా ను ఈ నెల 13వ తేదీ ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా బిచ్కుందలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ)లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ జి. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళా యువతకు పరిశ్రమల్లో ప్రత్యక్ష శిక్షణతో పాటు భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలను అందించేందుకు వేదిక కానుందని పేర్కొన్నారు. ఈ మేళాలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలకు చెందిన ప్రముఖ పరిశ్రమలు, సంస్థలు పాల్గొని అర్హులైన అభ్యర్థులకు అప్రెంటిస్షిప్ అవకాశాలు కల్పించనున్నాయని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్ (డిప్లొమా), డిగ్రీతో పాటు ఇతర సాంకేతిక అర్హతలు కలిగిన యువతీ యువకులు ఈ



మేళాలో పాల్గొనవచ్చని వెల్లడించారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, విద్యార్హతల ఒరిజినల్ మరియు జిరాక్స్ ధ్రువపత్రాలు, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, బయోడేటాతో పాటు అవసరమైన ఇతర పత్రాలను వెంట తీసుకురావాలని సూచించారు. అప్రెంటిస్షిప్ ద్వారా పరిశ్రమల్లో నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం లభించడంతో పాటు భవిష్యత్తులో శాశ్వత ఉపాధి అవకాశాలకు ఇది బాటలు వేస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అర్హులైన యువతీ యువకులు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మేళా వివరాలు:

కార్యక్రమం: ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్షిప్ మేళా ()

తేదీ: 13-07-2026

సమయం: ఉదయం 10.00 గంటలకు వేదిక: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (ఐటీఐ), బిచ్కుంద, కామారెడ్డి జిల్లా అర్హతలు: 10వ తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ మరియు ఇతర సాంకేతిక అర్హతలు

మరిన్ని వివరాలకు ప్రభుత్వ ఐటీఐ, బిచ్కుంద కార్యాలయాన్ని లేదా 8500463363, 9640228856 నంబర్లను సంప్రదించాలని ప్రిన్సిపాల్ జి. ప్రమోద్ కుమార్ తెలిపారు.

# చిన్న మల్లారెడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు స్కూల్ డ్రెస్సుల పంపిణీ

ప్రజావాణి ఫిర్యాదు మేరకు గ్రామాన్ని సందర్శించిన డీఎల్‌పీవో

పరిశుభ్రతపై ప్రత్యేక సూచనలు







**కామారెడ్డి ప్రతినిధి జూలై 10(ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం అందించిన నూతన స్కూల్ డ్రెస్సులను పంపిణీ చేయడంతో పాటు కొత్తగా విద్యాభ్యాసం ప్రారంభిస్తున్న చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య జరిగింది.

ఈ సందర్భంగా చిన్నారులకు డ్రెస్సులను పంపిణీ చేసిన అతిథులు విద్యే జీవితానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడం, క్రమశిక్షణతో విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. అక్షరాభ్యాసం చేసిన చిన్నారులకు ఆశీర్వాదాలు అందించి వారు ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

అదే రోజు ప్రజావాణిలో అందిన ఫిర్యాదు మేరకు జిల్లా స్థానిక పంచాయతీ అధికారి (డీఎల్‌పీవో) గ్రామాన్ని సందర్శించి పరిస్థితులను పరిశీలించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు, డ్రైనేజీ వ్యవస్థ, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి అధికారులకు, గ్రామ పంచాయతీ ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పరిశుభ్రతను కాపాడాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, పరిశుభ్రత, విద్య, సంక్షేమ కార్యక్రమాలకు పంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి అర్హుడికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి, చిన్నారులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీరాజు, ఉప సర్పంచ్ కమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు ప్రవీణ్, ప్రశాంత్, కస్తూరి నర్సింలు, అనుమాల రాము, కొల్మి బాలమణి, అంగన్‌వాడీ సిబ్బంది, తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. చిన్న మల్లారెడ్డి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు స్కూల్ డ్రెస్సులు పంపిణీ చేసి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించాలి

ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

కామారెడ్డి రూరల్ మండలంలో బీఎల్ఓల నిర్లక్ష్యంతో కేవలం 14 శాతం మాత్రమే పూర్తి

మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

ఓటరు నమోదు ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరిక



**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి):** మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కామారెడ్డి మండల శాఖ ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమం అమలుపై సమీక్ష నిర్వహించి, ఎన్నికల అధికారులు, బీఎల్ఓల పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి మండల మాజీ జనరల్ సెక్రటరీ గూడెం బాలరాజ్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైన రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రతి అర్హుడికి ఆ హక్కు కల్పించడం ఎన్నికల యంత్రాంగం బాధ్యత అని అన్నారు. కామారెడ్డి రూరల్ మండలంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం అత్యంత నెమ్మదిగా సాగుతుండటం ఆందోళన కలిగించే విషయమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి వరకు కేవలం 14 శాతం మాత్రమే నమోదు ప్రక్రియ పూర్తవడం బీఎల్ఓల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం, ఎన్నికల సంఘం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అధికారులు ఆశించిన విధంగా పనిచేయడం లేదని ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబాన్ని వ్యక్తిగతంగా కలుసుకుని ఓటరు జాబితాను పరిశీలించాలని, 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ యువకులను తప్పనిసరిగా ఓటర్లుగా నమోదు చేయాలని, అర్హులైన ఒక్క పౌరుడు కూడా ఓటరు జాబితా నుంచి మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పేర్ల సవరణలు, చిరునామా మార్పులు, కుటుంబ సభ్యుల వివరాల సవరణ, కొత్త ఓటరు నమోదు వంటి ప్రక్రియలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలను ప్రతి గ్రామంలో ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంచాలని కోరారు. గ్రామ సచివాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాలు, బీఎల్ఓల ద్వారా ప్రజలకు పూర్తి సమాచారం అందించి నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, మైక్ ప్రచారం, గ్రామసభలు, ఇంటింటి ప్రచారం ద్వారా ప్రతి ఒక్కరికి సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ, పారదర్శకంగా, వేగంగా ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని, ఒక్క అర్హుడైనా ఓటరు జాబితా నుంచి మినహాయించబడితే అది ప్రజాస్వామ్యానికి నష్టం కలిగించే అంశమని గూడెం బాలరాజ్ పేర్కొన్నారు. అందువల్ల ఎన్నికల యంత్రాంగం బాధ్యతాయుతంగా వ్యవహరించి ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నాయకత్వంలో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల హక్కుల పరిరక్షణలో ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కొట్టూరి  జగదీశ్వర్ బోరెడ్డి అంజల్ రెడ్డి, పాత హన్మడ్లు గ్రామ నాయకులు, క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్, కోటాలపల్లి సర్పంచ్ ఆకుల శ్యామ్, కొట్టూరి జగదీశ్వర్, గణేష్ గౌడ్తో పాటు బీఆర్ఎస్ కామారెడ్డి మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థాయి ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల





**106 మంది కొత్త విద్యార్థుల చేరికతో 330కు చేరిన విద్యార్థుల సంఖ్య**

**ప్రైవేట్ పాఠశాలల నుంచి 52 మంది ప్రభుత్వ పాఠశాలకు మార్పు**

**-- జిల్లాలోనే ప్రవేశాల నమోదులో ముందంజ**

**త్వరలో 10వ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు కానున్న ప్రభుత్వ పాఠశాల**

**కామారెడ్డి, జూలై 10: ప్రజా జ్యోతి ప్రతినిధి** కామారెడ్డి మండలంలోని చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాల 2026--27 విద్యా సంవత్సరంలో విద్యా రంగంలో విశేష ప్రగతి సాధిస్తూ ప్రభుత్వ విద్యకు కొత్త దిశను చూపుతోంది. ఒకప్పుడు ప్రైవేట్ పాఠశాలలకే అధిక ప్రాధాన్యం ఇచ్చిన తల్లిదండ్రులు, నేడు ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన, అంకితభావంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, నాణ్యమైన విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థ అమలు, గ్రామ ప్రజల సహకారం వంటి అంశాలను గుర్తించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తున్నారు. ఈ మార్పుకు చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల నిదర్శనంగా నిలుస్తోంది.

2026--27 విద్యా సంవత్సరంలో జూన్ 15 నుంచి జూలై 10 వరకు ఈ పాఠశాలలో మొత్తం 106 మంది కొత్త విద్యార్థులు ప్రవేశాలు పొందారు. వారిలో 52 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను విడిచి ప్రభుత్వ పాఠశాలలో చేరడం విశేషం. ఈ పరిణామం ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

ఈ కొత్త ప్రవేశాలతో ప్రస్తుతం పాఠశాలలో మొత్తం 330 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఇంత భారీ సంఖ్యలో అడ్మిషన్లు నమోదు కావడం జిల్లాలోనే ఒక విశేషంగా నిలిచింది. ప్రవేశాల నమోదులో చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల కామారెడ్డి జిల్లాలో ముందంజలో ఉండటం గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది.

పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు విలువల ఆధారిత బోధన అందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నారు. ప్రతి విద్యార్థి అభ్యాస స్థాయిని గుర్తించి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపు వంటి అంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు.

ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, రెండు జతల యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, విద్యా సామగ్రి, తాగునీటి సౌకర్యం, పరిశుభ్రమైన తరగతి గదులు, మరుగుదొడ్లు, క్రీడా సామగ్రి వంటి సదుపాయాలు తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మీరాజు, ఉపసర్పంచ్ కమ్మరి స్వప్న--లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ్ గౌడ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌రావు రామగౌడ్, వార్డు సభ్యులు, పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, యువకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ ప్రజలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. ప్రతి కుటుంబం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని తమ బాధ్యతగా భావించి ముందుకు రావడం వల్లే నేడు ఈ స్థాయిలో ప్రవేశాలు నమోదయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.

అనంతరం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆహార నాణ్యత, పరిశుభ్రత, వంటశాల నిర్వహణ, మెనూ అమలు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రశంసిస్తూ, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని సంబంధిత సిబ్బందికి సూచించారు.

గ్రామ సర్పంచ్ భీమయ్య లక్ష్మీరాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు నేడు ప్రైవేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోవడం లేదన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని, గ్రామ ప్రజల సహకారంతో పాఠశాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని తెలిపారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు సమాజ నిర్మాణానికి పునాదులని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని, పూర్వ విద్యార్థులు కూడా తమ వంతు బాధ్యతగా పాఠశాల అభివృద్ధికి సహకరించాలని సూచించారు.

పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు మాట్లాడుతూ తాము చదివిన పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగస్వాములు అవుతామని తెలిపారు.

ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎల్లయ్య, ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, కామారెడ్డి సీఆర్‌పీ చిరంజీవి మాట్లాడుతూ, చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల జిల్లాలోనే ఆదర్శ పాఠశాలగా ఎదుగుతోందని కొనియాడారు. ఉపాధ్యాయుల కృషి, గ్రామ ప్రజల సహకారం, తల్లిదండ్రుల విశ్వాసం కలిసి ఈ విజయాన్ని సాధించాయని పేర్కొన్నారు.

ప్రస్తుతం కామారెడ్డి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల నమోదులో చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల ముందంజలో ఉందని, ఈ స్థానాన్ని మరింత బలోపేతం చేసి జిల్లాలోనే నంబర్--1 పాఠశాలగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అలాగే పాఠశాల అభివృద్ధిలో మరో కీలక ఘట్టంగా అతి త్వరలోనే చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రం (ఎస్ ఎస్ సిపరీక్షా కేంద్రం) మంజూరు కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కేంద్రం ఏర్పాటైతే చిన్న మల్లారెడ్డితో పాటు పరిసర గ్రామాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే పరీక్షలు రాసే అవకాశం లభిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శ పూర్వ విద్యార్థుల సంఘ సభ్యులు బాణాల సురేష్, పన్యాల లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయుల బృందం, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చిన్న మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాల సాధిస్తున్న ఈ విజయాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పెంచుతున్నాయని, రాబోయే రోజుల్లో ఈ పాఠశాల జిల్లా స్థాయినే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా ఆదర్శ ప్రభుత్వ విద్యాసంస్థగా నిలవాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు.

## ఓటర్ల జాబితా డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

**జూలై 24లోగా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి**

**అర్హులెవ్వరూ ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు**

**భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ ఆదేశం**




**కామారెడ్డి, ప్రతినిధి జూలై 10 (ప్రజాజ్యోతి):** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి ఈ నెల 24వ తేదీలోగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుంచి ఎన్నికల సంఘం కార్యదర్శి నవీన్ కుమార్‌తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్యానికి బలమైన పునాదని పేర్కొన్నారు. మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీని తక్షణమే పూర్తి చేసి, డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలని అన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణలో అర్హులైన ఒక్క ఓటరైనా జాబితా నుంచి తప్పిపోకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించిన ప్రతి ఓటరిని ముసాయిదా జాబితాలో చేర్చుతామని, తగిన విచారణ లేకుండా ఎవరి పేరునూ తొలగించరాదని స్పష్టం చేశారు. దరఖాస్తులపై పూర్తి స్థాయి విచారణ అనంతరం మాత్రమే తుది నిర్ణయం తీసుకుంటామని, తుది ఓటర్ల జాబితా విడుదలైన తర్వాత అసంతృప్తి ఉన్నవారు జిల్లా మేజిస్ట్రేట్‌కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన ఆయన, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1,200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ 99.6 శాతం పూర్తయిందని, డిజిటలైజేషన్ 21.94 శాతం పూర్తైందని తెలిపారు. మిగిలిన ఫారాల పంపిణీని శుక్రవారంతో పూర్తి చేసి, డిజిటలైజేషన్‌ను మరింత వేగవంతం చేస్తామని వెల్లడించారు. కామారెడ్డి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహిస్తున్నామని తెలిపారు. మ్యాపింగ్ చేసిన డేటా ఆధారంగా ఎన్యుమరేషన్ ఫారాలను పరిశీలిస్తూ డిజిటలైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ విక్టర్, కామారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రాజేశ్వర్, ఎన్నికల శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 13న కలెక్టరేట్ ఎదుట టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల మహా నిరసన

**జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు భారీగా తరలిరావాలి**

**జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి --**

**టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకుల పిలుపు**



**కామారెడ్డి. ప్రతినిధి, జూలై 10: ప్రజా జ్యోతి** జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 13వ తేదీన కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న భారీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల నుంచి జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై తమ ఐక్యతను చాటాలని వారు కోరారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరించడం బాధాకరమన్నారు. ప్రభుత్వం జారీ చేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆసుపత్రిలో మాత్రమే పరిమితమై, ఇతర కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉపయోగపడకపోవడం వల్ల జర్నలిస్టులు అత్యవసర వైద్య సేవలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అందువల్ల అన్ని గుర్తింపు పొందిన కార్పొరేట్ ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా కొత్త హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపుపై ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ అంశంపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ ఆలస్యం చేయకుండా నిర్ణయం తీసుకుని అర్హులైన జర్నలిస్టులకు స్థలాలు కేటాయించే ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీంతో బస్ పాస్‌లు, ప్రభుత్వ గుర్తింపు, అధికారిక కార్యక్రమాల్లో ప్రవేశం వంటి అనేక అంశాల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే పెండింగ్‌లో ఉన్న అక్రిడిటేషన్ కార్డులను పంపిణీ చేయాలని కోరారు. పాత్రికేయుల సామాజిక భద్రత దృష్ట్యా ప్రతి జర్నలిస్టుకు నెలకు రూ.10 వేల గౌరవ పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 100 శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదా ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని కోరారు. విధి నిర్వహణలో ప్రమాదాలు ఎదుర్కొనే జర్నలిస్టులకు మెరుగైన బీమా, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం అమలు చేయాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నెల 13న నిర్వహించే నిరసన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి జర్నలిస్టు హాజరై విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు దాకూరి మోహన్, తెడ్డు సాయిలు, జూపల్లి తిరుపతి రెడ్డి, పగల సాయిబాబా, పట్నం నర్సిములు, మెత్తల అనిల్, కిసారి రాజు తదితరులు పాల్గొని నిరసన కార్యక్రమం విజయవంతానికి కార్యాచరణను వివరించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జూలై 11--18 వరకు ప్రత్యేక కుటుంబ నియంత్రణ వారోత్సవం

**ప్రభుత్వ ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి:**

**జిల్లా వైద్య ఢ ఆరోగ్యశాఖ అధికారి డా. జె. వెంకటి**

**కామారెడ్డి, జూలై 10 (ప్రజాజ్యోతి):** ప్రపంచ జనాభా దినోత్సవం-2026ను పురస్కరించుకొని జూలై 11 నుంచి 18వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కుటుంబ నియంత్రణ వారోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఢ ఆరోగ్యశాఖ అధికారి డా. జె. వెంకటి తెలిపారు. కేంద్ర ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ, తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య ఢ కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆరోగ్య ఢ వెల్‌నెస్ కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా "ఆరోగ్యవంతమైన తల్లి -- ఆరోగ్యవంతమైన శిశువు -- సంతోషకరమైన కుటుంబం" అనే లక్ష్యంతో ప్రజల్లో కుటుంబ నియంత్రణ సేవలపై అవగాహన కల్పించడం, పిల్లల మధ్య సరైన విరామం పాటించేలా ప్రోత్సహించడం, తల్లి-శిశు మరణాలను తగ్గించడం, అధిక ప్రమాద గర్భధారణలను నివారించడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రపంచ జనాభా దినోత్సవ సందేశం "పిల్లలకు సరైన అంతరం ఉంటే, కుటుంబాలు ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉంటాయి" అని తెలిపారు. ఈ సందేశాన్ని గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు చెప్పారు. వారోత్సవంలో భాగంగా కుటుంబ నియంత్రణపై అవగాహన ర్యాలీలు, గ్రామసభలు, మహిళా సంఘాల సమావేశాలు, యువ దంపతులకు ప్రత్యేక కౌన్సెలింగ్, గర్భిణీలు, బాలింతలకు అవగాహన కార్యక్రమాలు, ఇంటింటి ప్రచారం, ఆరోగ్య విద్యా కార్యక్రమాలు, పోస్టర్లు, కరపత్రాల పంపిణీ, ప్రత్యేక కుటుంబ నియంత్రణ శిబిరాలు నిర్వహించనున్నట్లు వివరించారు.

ప్రభుత్వం ద్వారా కండోమ్‌లు, మౌఖిక గర్భనిరోధక మాత్రలు ( అత్యవసర గర్భనిరోధక మాత్రలు, ఛాయా మాత్రలు, అంతర ఇంజెక్షన్, కాపర్-టి ప్రసవానంతర కాపర్-టి (, మహిళలకు ట్యూబెక్టమీ, పురుషులకు నో-స్కల్పెల్ వాసెక్టమీ ) వంటి



కుటుంబ నియంత్రణ సేవలు పూర్తిగా ఉచితంగా, సురక్షితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

పిల్లల మధ్య సరైన విరామం పాటించడం వల్ల తల్లి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు శిశు మరణాలు తగ్గుతాయని, తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్య తగ్గి, కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని, పిల్లల విద్య, ఆరోగ్యంపై తల్లిదండ్రులు మరింత శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని డా. వెంకటి పేర్కొన్నారు. ఈ వారోత్సవంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, ఎంపీహెచ్‌ఏలు, వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు అర్హులైన దంపతుల నమోదు, ఇంటింటి సందర్శనలు, కుటుంబ నియంత్రణపై కౌన్సెలింగ్, ప్రసవానంతర సేవలపై అవగాహన, లబ్ధిదారులను ఆరోగ్య కేంద్రాలకు తరలించడం, శస్త్రచికిత్స శిబిరాలకు ప్రోత్సహించడం, అనంతర ఫాలోఅప్ వంటి కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి దంపతులు తమకు అనుకూలమైన కుటుంబ నియంత్రణ పద్ధతిని ఎంచుకొని సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని, ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన, సురక్షితమైన, ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఢ ఆరోగ్యశాఖ అధికారి డా. జె. వెంకటి విజ్ఞప్తి చేశారు. జూలై 11 నుంచి 18 వరకు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రజలందరూ చురుకుగా పాల్గొని ఆరోగ్యవంతమైన కుటుంబాలు, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

# సంపాదకీయం

## జలవివాదాలకు చెక్

దశాబ్దాలుగా కొనసాగుతున్న అంతర్రాష్ట్ర జల వివాదాలకు కేంద్ర ప్రభుత్వం పరిష్కార మార్గం చూపుతోంది. యమునా, నర్మదా, సోన్, కృష్ణా జలాల పంపిణీపై రాష్ట్రాల మధ్య అలాగే, కావేరి వివాదంపై కూడా చర్చలు కొనసాగుతున్నాయి. ఈ చర్యలతో సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం కావడంతో పాటు రైతులకు నీటి భద్రత, ప్రజలకు తాగునీటి సౌకర్యం మెరుగుపడనుంది. కేంద్ర ప్రభుత్వం చొరవతో 'నీటి యుద్ధాలు' ఆగి, సాగునీటి ప్రాజెక్టులు వేగవంతం కాబోతున్నాయి. అపారమైన జల వనరులున్నా.. కేవలం వివాదాల వల్ల ఆగిపోయిన ప్రాజెక్టులకు ఈ ఒప్పందాలు కొత్త ఊపిరి పోస్తున్నాయి. దేశ అభివృద్ధిని కుంటుపరుస్తున్న కీలక అంశాల్లో అంతర్రాష్ట్ర జల వివాదాలు ఒకటి. దశాబ్దాల పాటు సాగిన న్యాయ పోరాటాల వల్ల రైతులు, సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే ప్రధాని మోదీ సూచనల మేరకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ రంగంలోకి దిగి రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరపడంతో పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం దొరుకుతోంది.యమునా జలాల ఒప్పందం : దాదాపు 30 ఏళ్ల నాటి హరియాణా–రాజస్థాన్ యమునా జల వివాదం పరిష్కారమైంది. ఈ ఒప్పందంతో రాజస్థాన్‌లోని షెకావతి, హరియాణా సరిహద్దు ప్రాంతాలకు అదనపు నీటి లబ్ధి చేకూరుతుంది.నర్మదా ప్రాజెక్టుల పరిష్కారం : గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాల మధ్య సర్దార్ సరోవర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల పునరావాసం, ఆర్థిక అంశాలపై 'వన్–టైమ్ సెటిల్‌మెంట్' పూర్తయింది.కిషౌ బహుళార్థసాధక ప్రాజెక్టు హిమాచల్ ప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, హరియాణా రాష్ట్రాల మధ్య కీలక భేటీ జరగనుంది. టోన్స్ నదిపై కిషౌ ఆనకట్ట నిర్మాణంతో లక్షలాది మందికి తాగునీరు, విద్యుత్ అందుబాటులోకి రానున్నాయి. బీహార్, జార్ఖండ్ మధ్య సోన్ నది జలాల పంపిణీకి అంగీకారం కుదిరింది. ఒప్పందం ప్రకారం.. నీటిలో జార్ఖండ్‌కు 2 ఓంఈ, బీహార్‌కు 5.75 ఓంఈ నీరు లభిస్తుంది. దీనివల్ల ఇంద్రపురి జలాశయ ప్రాజెక్టు మార్గం సుగమమైంది.కృష్ణా జలాలు: కర్ణాటక, తెలంగాణ, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీపై కూడా సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి. ఈ మధ్యనే కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కేంద్రం ఒక వేదికపైకి తీసుకొచ్చింది.తమిళనాడు, కర్ణాటక మధ్య దశాబ్దాలుగా రగులుతున్న 'కావేరి జల వివాదం' ఇప్పటికీ అత్యంత సున్నితంగా ఉంది. అయితే, ఈ అంశాన్ని కూడా చర్చల ద్వారా పరిష్కరించేందుకు కేంద్రం సిద్ధమవుతోంది. ఇరు రాష్ట్రాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, శాస్త్రీయమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కేంద్రం చెబుతున్న లెక్కల ప్రకారం.. ఈ పరిష్కారాల వల్ల ప్రత్యక్షంగా రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీరు, రాష్ట్రాలకు విద్యుత్ అందుతాయి. రాష్ట్రాల మధ్య జలవివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా కీలక అడుగులు పడుతున్నాయి. ఇప్పటిదాకా ఒకటిగా ఉన్న గోదావరి–కావేరీ అనుసంధాన ప్రాజెక్టును రెండు భాగాలుగా చేపట్టాలని కేంద్రం ప్రతిపాదించింది. అందులో ఒక భాగం సమ్మక్క సాగర్ నుంచి నాగార్జున సాగర్ దాకా కాగా.. రెండోది పోలవరం నుంచి చేపట్టేది. ఈ ప్రక్రియలో భాగంగా రెండు కీలక అడుగులు పడే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఒకటి.. 88 టీఎంసీలతో తెలంగాణ చేపట్టిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి ఏపీ అంగీకారం తెలపాలి. దానికి బదులుగా 167 టీఎంసీలతో పోలవరం నుంచి గోదావరి–కావేరీ అనుసంధానానికి తెలంగాణ సమ్మతి తెలియజేయాలని కేంద్రం షరతు పెట్టింది. ఇందుకు రెండు రాష్ట్రాలూ సూత్రప్రాయ ఆమోదం తెలిపినట్లు సమాచారం. ఇవి కార్యరూపం దాల్చితే తెలుగు రాష్ట్రాలకు జల వివాదాల విషయంలో శాశ్వతంగా మేలు జరుగుతుందనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతుంది. ప్రస్తుతం పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం డీపీఆర్ కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉంది. 90 టీఎంసీలతో డీపీఆర్ సమర్పించగా.. నీటి కేటాయింపులపై సీడబ్ల్యూసీ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఈ 90 టీఎంసీల్లో 45 టీఎంసీలు పోలవరం నుంచి వచ్చే వాటా కాగా.. మరో 45 టీఎంసీలు తెలంగాణలో మైనర్ ఇరిగేషన్‌లో చేసిన పొదుపు ఖాతాలోనివి. ఈ పథకానికి అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చాలాకాలంగా విజ్ఞప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ఇటీవలే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి.. జలవివాదాల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. తెలంగాణ విజ్ఞప్తితోనే పాలమూరు–రంగారెడ్డికి ఆమోదం తెలుపాలని ఏపీ సీఎం చంద్రబాబును సీఆర్ పాటిల్ ప్రత్యేకంగా కోరారు. పాలమూరుకు ఆమోదం తెలుపడానికి చంద్రబాబు అంగీకారం వ్యక్తం చేశారని.. అదే సమయంలో పోలవరం నుంచి గోదావరి–కావేరీ అనుసంధానానికి తెలంగాణ సమ్మతి తెలిపేలా చూడాలని ఆయన కోరారని తెలుస్తోంది. పోలవరం ప్రాజెక్టుకు అనుమతి లభిస్తే కృష్ణా డెల్టాకు తరలించే 80 టీఎంసీలకు బదులుగా సాగర్ ఎగువన ఉన్న రాష్ట్రాలు 80 టీఎంసీలు వాడుకోవాలని బచావత్ ట్రైబ్యునల్ తీర్పు ఉంది.ఆ తీర్పు మేరకు దక్కే 45 టీఎంసీలతో పాటు గోదావరి–కావేరి అనుసంధానంలో తెలంగాణకు వాటాగా ఇవ్వదలుచుకున్న 43 టీఎంసీలు కలుపుకొని 88 టీఎంసీలతో పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు ఏపీ ఆమోదం తెలపాలి. అలాగే, సమ్మక్కసాగర్‌లో తెలంగాణ తన వాటా 47 టీఎంసీలు వదులుకోవాలి. గోదావరి–కావేరీ అనుసంధానంలో ఏపీ వాటాగా లభించే 45 టీఎంసీలు, కర్ణాటక వాటా 16 టీఎంసీలు(దీనికి బదులుగా బెడ్తి– హీరేవడ్డెటి లింక్ కింద 16టీఎంసీలు కర్ణాటకకు ఇవ్వడం), గోదావరిలో ఏ రాష్ట్రమూ వినియోగించుకొని వాటా కింద 15 టీఎంసీలు, జీసీ లింక్‌లో తమిళనాడు వాటా 44 టీఎంసీలు కలుపుకొని 167 టీఎంసీలతో పోలవరం నుంచి గోదావరి–కావేరి అనుసంధానం చేపట్టడానికి తెలంగాణ గ్రీన్ సిగ్నల్ ఇవ్వాలి. నీటి లభ్యత ఉన్నచోటి నుంచి జలాలు తీసుకెళ్లి కరువు పీడిత ప్రాంతాలకు నీటిని అందించాలనే లక్ష్యంతో 1980లో నేషనల్ పర్ స్పెక్టివ్ ప్లాన్‌లో భాగంగా హిమాయలన్ కాంపోనెంట్ నుంచి పెనిన్సులర్ కాంపోనెంట్‌కు నీటిని తరలించే ప్రతిపాదన వచ్చింది. ఇదే క్రమంలో మహానది(ఒడిశా)–గోదావరి అనుసంధానం కూడా తెరమీదికి తెచ్చారు. ఈ పథకంలో కాటన్ బ్యారేజీ(ధవళేశ్వరం) ఎగువన 230 టీఎంసీలు తెచ్చి వేయాలనేది ప్రతిపాదన. ఇదే క్రమంలో గోదావరిలో 500 టీఎంసీల మిగులు జలాలకు సంబంధించి.. ఇచ్చంపల్లి నుంచి నాగార్జున సాగర్‌తో పాటు మరో నాలుగు అనుసంధాన ప్రతిపాదనలు తెరమీదికి వచ్చాయి. 2014లో రాష్ట్ర అవతవరణ అనంతరం తెలుగు రాష్ట్రాలు గోదావరిలో ఒక్క చుక్కకూడా మిగులు జలాలు లేవని వాదించడంతో ఈ ప్రతిపాదనలన్నీ పక్కనపెట్టారు. ఆ తర్వాత గోదావరిలో ఛత్తీస్‌గఢ్ మరో 50 ఏళ్లయినా వాడుకోని వాటా(148 టీఎంసీల)తో గోదావరి–కావేరీ అనుసంధానం తొలిదశను ప్రతిపాదించారు. దీనికి ఏపీ తప్ప అన్ని రాష్ట్రాలూ సూత్రప్రాయంగా అంగీకరించాయి. ఇచ్చంపల్లికి బదులుగా పోలవరం నుంచే గోదావరి–కావేరీ అనుసంధానం చేపట్టాలని ఏపీ బలంగా పట్టుబడుతున్న సంగతి తెలిసిందే.. తాజాగా పోలవరం–బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ ప్రాజెక్టును ఏపీ తెరమీదికి తెచ్చింది. దీనికి కొనసాగింపుగానే గోదావరి–కావేరీ అనుసంధానాన్ని రెండు భాగాలుగా ప్రతిపాదించారు. ఒకటి.. సమ్మక్కసాగర్(తుపాకులగూడెం) నుంచి సాగర్ దాకా 43 టీఎంసీల తరలింపు. ఈ 43 టీఎంసీలూ సాగర్ ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి పాలమూరు–రంగారెడ్డిలో వాడుకునే వెసులుబాటు ఇవ్వనున్నారు. రెండోది పోలవరం నుంచి చేపట్టే గోదావరి–కావేరి అనుసంధానం. అందులో భాగంగా ఉమ్మడి గుంటూరుజిల్లాలోని బొల్లాపల్లిలో రిజర్వాయర్ నిర్మించి, అక్కడి నుంచి టన్నెల్స్ తవ్వడం ద్వారా నీటిని తీసుకెళ్లి.. బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌లో వేయనున్నారు. ఆ తర్వాత నీటిని సోమశిలకు తరలించి, అక్కడి నుంచి కావేరి గ్రాండ్ ఆనికట్‌కు తమిళనాడు వాటా కింద 44 టీఎంసీలు ఇవ్వనున్నారు.పోలవరం నుంచి వరద జలాల ఆధారంగా గోదావరి–కావేరి అనుసంధానం చేపట్టాలని గత కొంతకాలంగా ఏపీ పట్టుబడుతున్న విషయం విదితమే. తాజా ప్రతిపాదనలు కార్యరూపం దాల్చితే పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు పోలవరం నుంచి గోదావరి–కావేరీ అనుసంధానంలో తరలించే ప్రాజెక్టులను నికర జలాలతోనే చేపట్టనున్నారు. అదే జరిగితే రెండు ప్రాజెక్టుల డీపీఆర్‌లకు ఆమోదం లభించడమే కాకుండా కేంద్ర నిధులు కూడా విడుదల కానున్నాయి.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఆడబిడ్డకు జన్మనిచ్చిన రాఘవపూర్ గ్రామ సర్పంచ్ కుటుంబం

**ప్రజాప్రతినిధిగా మాటల్లోనే కాదు..**

**చేతల్లోనూ ఆదర్శంగా నిలిచిన గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్**

**ప్రైవేట్ ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు**

**ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆసుపత్రినే ఆశ్రయించాలని పిలుపు**




కామారెడ్డి, ప్రతినిధి జూలై 10: ప్రజా జ్యోతి ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ తీసుకున్న నిర్ణయం పలువురి ప్రశంసలు అందుకుంటోంది. తన కుటుంబంలో జరిగిన ప్రసవానికి ప్రైవేట్ ఆసుపత్రిని కాకుండా కామారెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రినే ఎంపిక చేసుకోవడం ద్వారా ప్రభుత్వ వైద్య సేవలపై తనకున్న విశ్వాసాన్ని చాటిచెప్పారు. ఆయన సతీమణి ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితంగా ఆడబిడ్డకు జన్మనివ్వగా, తల్లి––శిశు వు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుతం అన్ని రకాల ప్రసూతి సేవలు, నిపుణులైన వైద్యులు, అనుభవజ్ఞులైన నర్సింగ్ సిబ్బంది, అవసరమైన మందులు, అత్యవసర చికిత్స సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. గతంలో ఉన్న పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, ఇప్పుడు ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులు భరించాల్సి వస్తుండగా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అదే స్థాయి వైద్య సేవలు ఉచితంగా లేదా అతి తక్కువ ఖర్చుతో అందుతున్నాయని తెలిపారు. ప్రజలు అపోహలు, అనుమానాలు వీడి ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రజాప్రతినిధిగా తాము ప్రజలకు చెప్పే ప్రతి విషయాన్ని ముందుగా తమ జీవితంలో ఆచరించాలని నమ్ముతానని సర్పంచ్ అన్నారు. అందుకే ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రినే ఎంచుకున్నామని, ప్రభుత్వ వైద్య సేవలపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. ప్రజలు కూడా ప్రభుత్వ ఆసుపత్రులను నమ్మి వైద్య సేవలు పొందాలని సూచించారు.

గర్భిణులు గర్భధారణ ప్రారంభం నుంచే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నమోదు చేసుకుని, వైద్యుల సూచనల మేరకు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే సేవలు పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తల్లి, శిశువు ఆరోగ్యం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు.

కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అందించిన సేవలను ఈ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రసవానికి ముందు నుంచి ప్రసవానంతరం వరకు ఎంతో శ్రద్ధతో వైద్య సేవలు అందించారని, ప్రతి రోగిని కుటుంబ సభ్యుల్లా చూసుకుంటూ సేవలందిస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ వైద్యుల సేవాభావం, అంకితభావం ప్రశంసనీయమని అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి సేవలతో పాటు నవజాత శిశువులకు అవసరమైన వైద్య పరీక్షలు, టీకాలు, తల్లులకు ఆరోగ్య సలహాలు, పోషకాహారంపై అవగాహన, ప్రసవానంతర వైద్య పర్యవేక్షణ వంటి అనేక సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని కోరారు. రాఘవపూర్ గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, బంధుమిత్రులు సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ దంపతులకు అభినందనలు తెలిపారు. ఆడబిడ్డ జననం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చిన్నారి ఆయురారోగ్యాలతో, ఉన్నత విద్యను అభ్యసించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రజాప్రతినిధులు ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం సమాజానికి మంచి సందేశమని పలువురు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రోత్సహించే ఈ చర్య ఇతర ప్రజాప్రతినిధులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# సాగుబడిని చంపేస్తిరి గదరా!

జూలై 8వ తేదీ రాత్రి... యాదాద్రి జిల్లా రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామం. 32 ఏండ్ల మైల సురేశ్ ఇంటి దూలానికి వేలాడుతున్నడు. ఎకరం పొలం... ఇంకొంత కౌలు... రూ.5.5 లక్షల బ్యాంకు అప్పు. పంట పండింది.. చేతికీ అందింది. కానీ కొనే దిక్కేది? దానికి గిట్టుబాటు ధర ఏది? గిట్టుబాటు లేదని అప్పులోడు ఆగుతడా! వడ్డీ మీద వడ్డీ పెరిగింది. అది రైతు మెడకు ఉరితాడై బిగిసింది. ఇది ఒక్క సురేశ్ వ్యథ కాదు. మొన్నటి ఎండాకాలంలోనే మెదక్‌లో రాజయ్య, ఖమ్మంలో సుధాకర్, సిద్దిపేటలో వెంకటేశ్, ఆదిలాబాద్‌లో మల్లేశ్... పేర్లు మారుతున్నయి, ఊర్లు మారుతున్నయి. కానీ చావులు కొనసాగుతున్నయి. తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో రైతు ఎల్లయ్యను కదిలిస్తే.. 'కేసీఆర్ జీవం పోసిన సాగుబడిని రేవంత్ సర్కార్ చంపేస్తున్నది గదరా! ఒక్క ఓటు వేసి ఎంత పాపం మూట గట్టుకుంటిమి' అనే ఆవేదన ఆయన నోటి నుంచి వచ్చింది.

ఉమ్మడి పాలనలో తెలంగాణ భౌగోళిక, జీవ వైవిధ్యాన్ని పూర్తిగా విస్మరించిన్రు. వరి పరిశోధనలన్నీ గుంటూరు, ఉభయ గోదావరి కేంద్రాలుగానే తిరిగినయి. అప్పటి 13 జిల్లాలల్ల పది జిల్లాలు సముద్రం ఒడ్డుననే ఉన్నందున, తీర ప్రాంతపు తేమ గాలికి తగ్గ వంగడాలే సృష్టించి, బలవంతంగా మన నెత్తిన రుద్దిన్రు. మన గాలి వేరు, మన నేల వేరు, మన ప్రకృతి వేరు. కానీ తెలంగాణ గతిలేక అవే కోస్తా విత్తనాలు సాగు చేసేటోళ్లు. మొలక అలికింది మొదలు.. పంట చేతికందేదాక దినదిన గండమే. ఉల్లికోడు, అగ్గి తెగులు, పేనుబంక అన్నీ వలస పాలన విత్తనాల పుణ్యమే. పంటతో కాదు.. వలస గింజతోనే రైతు ఓడిపోయేటోడు. +వశీస్త్రతీఖుజూష్ట్రఅషె =వటవతీవఅషెవ

మన రాష్ట్రం మనకు వచ్చాక ఈ అన్యాయాన్ని సరిదిద్దిండు కేసీఆర్. చెరువుల పునరుద్ధరణతో తెలంగాణ జరంత నిమ్మలపడ్డ తర్వాత, మన గాలికి తగ్గ వరి వంగడాల సృష్టిపైనే సీఎంగా దృష్టి పెట్టిండు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలను పురమాయిస్తే.. నికార్సయిన తెలంగాణ వంగడం 'బతుకమ్మ' పేరుతో ఎదిగింది. పెద్దఎత్తున ధాన్యం పండింది. ఆ తర్వాత తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్–15048) వచ్చింది. ఇది దేశ ధాన్యం మార్కెట్‌నే కుదిపేసింది, క్వింటాకు రూ.3,545 దాకా ధర పలికింది. కర్నూల్ సోనా బియ్యం పక్కకు పోయి తెలంగాణ సోనా బియ్యం మార్కెట్‌లోకి చేరింది. అటు జల విప్లవం, ఇటు హరిత విప్లవంతో తెలంగాణ వ్యవసాయ రూపురేఖలే మారిపోయినయి. దీనికి తోడు రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్తు, రికార్డు స్థాయి కొనుగోలు కేంద్రాల విస్తరణతోపాటు అన్నీ కలిసి తెలంగాణ రైతు తొలిసారి పంట బర్కతి చూసిండు.

ఇప్పుడు రేవంత్‌రెడ్డి బోనస్ పేరుతో రైతు మెడకు కొత్త ఉచ్చు పేనిండు. ఏడు సన్న వంగడాలకే బోనస్ అంట. ఆర్ఎన్ఆర్–15048, బీపీటీ–5204, కేఎన్ఎస్–1638, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, వరంగల్–44, కేఎన్ఎం–7715. ఈ రకాలనే సాగు జేయాలె, ఆన్లైన్ల నమోదు జేయాలె అంటున్నరు. మిగతా 26 రకాల్ని ఒక్క కలం పోటుతో అవతల పడేసిన్రు. మిర్యాలగూడ రైతన్న తరతరాలుగా పండించే 'చిట్లు' (చిట్టి ముత్యాలు)కు జన్యు ధ్రువీకరణ లేదని పక్కన పెట్టిన్రు.

చిట్లు ఇప్పటి వడ్లు కాదు.. అవి కృష్ణదేవరాయల కాలం నుంచి వారసత్వంగా వచ్చాయని ఈ పాలకులకు ఎవరు చెప్పాలి? కావేరి వద్దంట... జెయింట్ బీపీటీ వద్దంట.. రైతు తన నేలకు, తన అనుభవానికి, తన మార్కెట్‌కు తగ్గ గింజను తానే ఎంచుకొని పండిస్తానంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అంగీకరించదట. ఉమ్మడి రాష్ట్రంలో కోస్తా వంగడాలు రుద్దినట్టే... ఇప్పుడు సచివాలయంలో కూర్చొని నిర్ణయించిన ఏడు వంగడాలనే తెలంగాణ రైతుపై మళ్లీ రుద్దుతున్నరు. ఇది బోనస్ విధానమా? లేక రైతు స్వేచ్ఛకు సంకెళ్లు వేసే మంత్రాంగమా?

ఇదొక్కటే కాదు.. జూన్ నెలలో 58% లోటు నమోదైందని చెప్తున్నరు. 15 జిల్లాల్లో 59% మైనస్ వర్షపాతం కురిసిందని, ' సంవత్సరాల్లో ఎన్నడూ లేని అనావృష్టి' అని చెప్తున్నరు. ఇట్లాంటి కరువు పరిస్థితుల్లో కాళేశ్వరం ప్రాజెక్టును వాడుకుంటే ఎట్లుండేది? దేవుడు ఇచ్చిన వరంలా నిలబడేది. తాజా లెక్కల ప్రకారం.. మేడిగడ్డ వద్ద గోదావరిలో 70 వేల క్యూసెక్కులకుపైగా ప్రవాహం కొనసాగుతున్నది. ఆ నీటిని అన్నారం, సుందిళ్ల మీదుగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ, మధ్యమానేరు వంటి రిజర్వాయర్లకు ఎత్తిపోస్తే.. తెలంగాణ అంత నారుమళ్లతో పచ్చగా ఉండేది.

కానీ కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానంటూ ప్రగల్భాలు పలుకుతున్న రేవంత్‌రెడ్డి రాజకీయ కక్షతో ప్రాజెక్టును పక్కన పెట్టిండు. కానీ కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపేయడం వల్ల నష్టపోయింది కేవలం నీటి పారుదల వ్యవస్థ కాదు... తెలంగాణ రైతు భరోసా అని కాంగ్రెస్ పాలకులు గుర్తించాలి. పంట పండించినా రైతుకు గిట్టుబాటు లేదు. కేంద్ర ప్రభుత్వం మక్కకు క్వింటాకు రూ.2,410 మద్దతు ధర ప్రకటించినా, గన్నీ బ్యాగులు, రవాణా, అదనపు తూకాల పేరుతో రైతు చేతికి అందేది రూ.2,050 వరకే. కొన్ని జిల్లాల్లో కొనుగోలు కేంద్రాలే లేక దళారులకు రూ.1,700–1,750కే అమ్ముకోవాల్సి వస్తున్నది. పసుపు రైతుదీ ఇదే దుస్థితి.

ఎంఎస్పీ కాగితాలకే పరిమితమైంది. వరి పండించిన కౌలు రైతుల్లో కేవలం 17–20 శాతం మంది, పత్తి రైతుల్లో 6.7 శాతం మంది మాత్రమే ప్రభుత్వానికి నేరుగా విక్రయించగలుగుతున్నరు. మిగతావాళ్లంతా దళారుల దయా దాక్షిణ్యాల మీద పంట అమ్ముకుంటున్నారని తెలంగాణ కౌలు రైతుల సర్వే–2026 తేల్చి చెప్పింది. ఐదు ఎకరాల లోపు రైతు రూ.3–5 లక్షల అప్పులో చిక్కుకొంటే ఆత్మహత్యల ప్రమాదం పెరుగుతుందని వ్యవసాయ నిపుణులు హెచ్చరిస్తున్నరు. 'దేశంలో రైతుల సగటు అప్పుల్లో ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో, తెలంగాణ రెండో స్థానంలో ఉన్నట్టు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు తేల్చి చెప్పాయి.

రైతుకు విత్తనపు గింజ ఎంపిక స్వేచ్ఛను పాలకులు కుదించింద్రు. సన్న వడ్ల బోనస్‌పై ఆంక్షలు పెట్టిన్రు. కాళేశ్వరం నీళ్లను దూరం చేసిన్రు. కొనుగోలు వ్యవస్థను నిర్వీర్యం చేసిన్రు. రైతు భరోసాను వాయిదాల పాల్జేసిన్రు. యాప్ పెట్టి యూరియా అందకుండా చేసిన్రు. కేసీఆర్ వేసిన వ్యవసాయ పునాదులను ఒక్కొక్కటిగా బలహీనపరుస్తూ సాగుబడినే సంక్షోభంలోకి నెట్టడం రాష్ట్రానికి శుభసూచకం కాదు.

ఇంకెన్ని కడగండ్లు దాటితే తెలంగాణ వ్యవసాయం తేరుకుంటుంది? 'సాగుబడిని చంపేస్తిరి గదరా!' అని అన్నారం ఎల్లయ్య గుండె లోతుల నుంచి వచ్చిన మాట వెనుక ఎంత వేదన, ఎంతటి చేదు అనుభవం దాగి ఉన్నదో తెలంగాణ పల్లెల్లో తిరిగితే అర్థమవుతుంది. యూరియా దగ్గరా రైతు ఆందోళన తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఈ ఖరీఫ్‌లో తెలంగాణకు 11.5 లక్షల టన్నుల యూరియా అవసరమని ప్రభుత్వమే అంచనా వేసింది. కేంద్రం 10 లక్షల మెట్రిక్ టన్నులకే ఒప్పుకోవడంతో సీజన్ మొదలయ్యే నాటికే 1.5 లక్షల టన్నుల లోటు స్పష్టమైంది.

ఇదే సమయంలో గత 125 ఏండ్లలోనే అత్యల్ప వర్షపాతం నమోదవడంతో 17 జిల్లాల్లో సాగు ఆశించిన స్థాయికి చేరలేదు. అయినా జూలై మొదటి వారానికే సుమారు 2.38 లక్షల టన్నుల యూరియా రైతుల చేతికి వెళ్లినట్టు ప్రభుత్వమే ప్రకటించింది. అసలు యూరియా వినియోగంలో అత్యంత కీలకమైన జూలైఆగస్టు నెలలు ఇప్పుడే మొదలవుతున్నయి. వ్యవసాయశాఖ అంచనాల ప్రకారమే ఈ రెండు నెలల్లో ప్రతి నెలా మరో 1.5 నుంచి 3 లక్షల టన్నుల వరకు అదనపు అవసరం ఉంటుంది. అంటే వర్షాలు ఆలస్యమైనంత మాత్రాన రైతు అవసరం తగ్గలేదు... వాయిదా పడింది అంతే. ఆ వాయిదా పడిన డిమాండ్ వానలు కుదిరిన వెంటనే ఒక్కసారిగా విరుచుకుపడటం ఖాయం.

యాప్‌లు, గణాంకాలతో ప్రభుత్వం మభ్యపెడుతున్నది. అవసరమైన బఫర్ నిల్వలు పెంచడం, అదనపు కేటాయింపులు ముందుగానే రాబట్టడం, జిల్లాల వారీగా రైతుకు స్పష్టమైన భరోసా కల్పించడం వంటి చర్యలు కనిపించడం లేదు. ఎరువుల కొరత అనేది వచ్చిన తర్వాత ఎదుర్కొనే సంక్షోభం కాదు... సంక్షోభం వచ్చిన తర్వాత సమీక్షలు పెట్టడం పరిపాలన ధర్మం కాదు. ముందే అంచనా వేసి నివారించాల్సిన బాధ్యత. ఆ వైఫల్యం చివరికి యూరియా కొరతగా కాదు... రైతు గుండె కోతగా బయటపడుతుంది. రెండు పాలనల మధ్య తేడాను గణాంకాలు మాత్రమే చెప్పడం లేదు. కేవలం నాయకుల ప్రసంగాలు మాత్రమే చెప్పడం లేదు... పంట పొలమే చెప్తున్నది. కేసీఆర్ నేలకు తగ్గ గింజ ఇచ్చిండు... నీళ్లిచ్చిండు... పెట్టుబడికి, గిట్టుబాటుకు భరోసా ఇచ్చిండు. రేవంత్‌రెడ్డి పాలనలో ఇప్పుడా సాగుబడి పునాదులు కదులుతున్నయనే ఆవేదనే రైతు మాటల్లో వినిపిస్తున్నది.

# అమ్ములపొదిలో పాశుపతాస్త్రం

**న్యూఢిల్లీ :** భారత రక్షణ రంగం పాశుపతాస్త్రంను సిద్ధం చేసింది. ఇప్పటికే ప్రపంచంలో అత్యంత శక్తి వంతంగా గుర్తింపు పొందిన ఇడియన్ ఆర్మీ చేతిలోకి ఇది రావడంతో మరింత బలం చేకూరినట్లయింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతతో అభివృద్ధి చేసిన 'పినాకా లాంగ్ రేంజ్ గైడెడ్ రాకెట్ ను విజయవంతంగా పరీక్షించారు. దీంతో భారత సైన్యం దీర్ఘదూర దాడి సామర్థ్యం మరింత బలోపేతమైంది. అయితే ఇది ఎలా తయారైంది? దీని వల్ల సైన్యానికి ఎటువంటి ఉపయోగం?ఒడిశాలోని చాందీపూర్ ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ లో 8, జూలై 2026న నిర్వహించిన ఈ పరీక్షలో రాకెట్ నిర్దేశించిన 60 కిలోమీటర్ల కనిష్ఠ దూరాన్ని అత్యంత కచ్చితత్వంతో చేరుకుని లక్ష్యాన్ని ఛేదించింది. పరీక్ష సందర్భంగా ప్రయోగించిన పినాకా ఎల్ఆర్‌జీఆర్ ముందుగా నిర్దేశించిన మార్గాన్నే అనుసరిస్తూ ఎలాంటి వ్యత్యాసం లేకుండా ప్రయాణించింది. చివరికి లక్ష్యాన్ని అత్యంత ఖచ్చితత్వంతో తాకింది. రాకెట్ గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయని ఈ పరీక్ష మరోసారి నిరూపించింది. పినాకా ఎల్ఆర్‌జీఆర్‌ను డీఆర్‌డీవో ఆధ్వ ర్యంలో అభివృద్ధి చేశారు. పూణెలోని ఆర్మమెంట్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ , హై ఎనర్జీ మెటీరియల్స్ రీసెర్చ్ లాబొరేటరీ (లు ఈ రాకెట్ రూపకల్పనలో

# 16 జిల్లాల్లో వర్షాభావం..

## 65 లక్షల ఎకరాలకు గాను 4.22 లక్షల ఎకరాల్లోనే సాగు

**హైదరాబాద్ :** తెలంగాణలో రుతుపవనాల నిరాశతో వానాకాలం పంటల సాగు తీవ్రంగా మందగించింది. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదు కాగా.. వరి సాగు చేస్తున్న వారి సంఖ్య చాలా తగ్గిపోయింది. ఇప్పటి వరకు కేవలం 6.40 శాతం మాత్రమే అంటే 4.22 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి సాగు చేపట్టారు. రాష్ట్రంలోని మొత్తం సాగు విస్తీర్ణంలో ఇప్పటి వరకు కేవలం 41.79 శాతం మేరకే అన్ని రకాల పంటలు సాగైనట్లు వ్యవసాయశాఖ బుధవారం ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో తెలిపింది.తెలంగాణ రాష్ట్రంలో వానాకాలం సీజన్ ప్రారంభమై దాదాపు 38 రోజులు గడుస్తున్నా.. ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. రాష్ట్రంలోని 16 జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనగా.. మిగిలిన 17 జిల్లాల్లో కేవలం సాధారణ వర్షపాతమే నమోదైనట్లు రాష్ట్ర వ్యవసాయశాఖ వెల్లడించింది. ఈ వానాకాలం సీజన్ సాగు పరిస్థితులపై వ్యవసాయశాఖ బుధవారం ప్రభుత్వానికి ఒక సమగ్ర నివేదికను సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం.. రాష్ట్రంలో ప్రధాన పంట అయిన వరి సాగు తీవ్రంగా మందగించగా.. ఇతర పంటల సాగు కూడా లక్ష్యానికి చాలా వెనుకబడి ఉన్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ప్రస్తుత వానాకాలం సీజన్లో మొత్తం 65,95,645 ఎకరాల్లో వరి సాగు చేయాలని వ్యవసాయశాఖ లక్ష్యంగా పెట్టుకుంది. అయితే వర్షాలు ముఖం చాటేయడంతో ఇప్పటి వరకు కేవలం 4,22,340 ఎకరాల్లో మాత్రమే (అంటే 6.40 శాతం) నాట్లు పడ్డాయి. నీటి వనరులు సరిగ్గా లేకపోవడం, సకాలంలో రుతుపవనాలు ఊపందుకోకపోవడంతో అన్నదాతలు వరి నాట్లు వేయడానికి వెనుకడుగు వేస్తున్నారు. వరితో పాటు రాష్ట్రంలో అన్ని రకాల పంటల అంటే పత్తి, మొక్కజొన్న, పప్పు ధాన్యాలు వంటి సాగును పరిశీలిస్తే.. మొత్తం సాధారణ సాగు విస్తీర్ణం 1,32,38,446 ఎకరాలుగా అంచనా వేశారు. కానీ నివేదిక ప్రకారం ఇప్పటి వరకు కేవలం 55,31,812 ఎకరాల్లో (41.79 శాతం) మాత్రమే విత్తనాలు నాటడం లేదా పంటలు వేయడం పూర్తయింది. అంటే సగానికి పైగా సాగు భూములు ఇంకా బీడుగానే ఉన్నాయి.వ్యవసాయశాఖ గణాంకాల



ప్రకారం.. జూలై నెలలో సగటున 47.6 మి.మీ. వర్షం కురవాల్సి ఉండగా కేవలం 39.9 మి.మీ. మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 16 శాతం తక్కువ. అలాగే జూన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు మొత్తంగా 177.9 మి.మీ. వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా.. 154.9 మి.మీ. మాత్రమే కురిసింది. ఇది సీజన్ సగటు కంటే 13 శాతం లోటుగా రికార్డయింది.

లోటు వర్షపాతం ఉన్న 16 జిల్లాలివే..!

లోటు వర్షాపాతం ఉన్న 16 జిల్లాల్లో.. ఆదిలాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, వరంగల్, హనుమకొండ, జనగామ, వికారాబాద్, మేడ్చల్, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్ ఉన్నాయి. అయితే వర్షాల కొరత కారణంగా జిల్లాల వారీగా సాగు విస్తీర్ణంలో భారీ వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట, మహబూబాబాద్, ములుగు, మేడ్చల్, వనపర్తి, సూర్యాపేట జిల్లాల్లో పంటల సాగు 25 శాతం కూడా దాటలేదు. ఇక నిర్మల్, నిజామాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, నారాయణపేట జిల్లాల్లో కొంతవరకు పరవాలేదనేలా 51 శాతం మేర సాగు పనులు జరిగాయి.వర్షాలు కొంత అనుకూలించిన ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో గరిష్టంగా 75 శాతం విస్తీర్ణంలో సాగు చేపట్టారు. రాబోయే రోజుల్లో అయినా భారీ వర్షాలు కురిస్తేనే వరి నాట్లు ఊపందుకునే అవకాశం ఉందని.. లేనిపక్షంలో సాగు విస్తీర్ణం మరింత తగ్గి దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఆదాయంలో శేరిలింగంపల్లి టాప్

**హైదరాబాద్ :** తెలంగాణను 'ఎగువ మధ్య-ఆదాయ'ఆర్థిక వ్యవస్థగా ప్రపంచ బ్యాంక్ గుర్తించడం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక నాయకత్వానికి, పరిపాలనా దక్షతకు దక్కిన అంతర్జాతీయ స్థాయి గుర్తింపు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తాజా గుర్తింపును ప్రస్తావిస్తూ.. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను 5,407 అమెరికన్ డాలర్ల తలసరి ఆదాయంతో తెలంగాణ.. ప్రపంచ బ్యాంక్ ఎగువ మధ్య-ఆదాయ కేటగిరీలో చేరిందని, ఈ మైలురాయిని సాధించిన ఐదు భారతీయ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో తెలంగాణ సాధించిన అసాధారణ ఆర్థిక పరివర్తనకు ఈ విశేష విజయమే అద్దం పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పుకొచ్చారు.తెలంగాణ ఆర్థిక పరివర్తనను ప్రపంచ బ్యాంకు సైతం ధృవీకరించడం కేవలం ఒక గణాంక విజయం మాత్రమే కాదని, కేసీఆర్ దార్శనికత, నిబద్ధత, పాలనా నమూనాకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.రాష్ట్ర ఆవిర్భావానికి ముందు దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ, కేవలం పదేళ్ల వ్యవధిలోనే తన ఆర్థిక తలరాతను తిరగరాసుకుని భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, సంపన్న రాష్ట్రాల్లో ఒకటిగా అవతరించిందని కేటీఆర్ గుర్తు చేశారు.పారిశ్రామికంగా, ఆర్థికంగా సుదీర్ఘకాలం పాటు అనుకూలతలు ఉన్న ఇతర రాష్ట్రాల వలె కాకుండా, దార్శనిక నాయకత్వం, సాహసోపేతమైన సంస్కరణలు, వినూత్న పాలన ద్వారానే తెలంగాణ ఈ మైలురాయిని చేరుకుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు.'పారిశ్రామిక అనుమతుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి అపూర్వమైన పెట్టుబడులను ఆకర్షించిన



టీఎస్-ఐపాస్ తో పాటు, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ కాకతీయ, రైతుబంధు వంటి ప్రతిష్టాత్మక పథకాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మిళిత వృద్ధికి, వ్యవసాయాభివృద్ధికి, పారిశ్రామిక విస్తరణకు, మెరుగైన ఉపాధికి బలమైన పునాది వేశాయి'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వివరించారు. యథాతథ స్థితిని సవాల్ చేయడానికి ఒక సంస్కర్త, అపూర్వమైన ఫలితాలను అందించడానికి ఒక కార్యదక్షుడు, ఒక రాష్ట్ర తలరాతను పూర్తిగా మార్చివేయడానికి ఒక నిజమైన మార్గదర్శి అవసరమని, ఈ లక్షణాలే కేసీఆర్ పాలనను నిర్వచిస్తాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కొనియాడారు.తెలంగాణ అభివృద్ధి నమూనా ప్రపంచస్థాయి విశ్వసనీయతను సంపాదించుకుంది అనడానికి ప్రపంచ బ్యాంకు గుర్తింపే మరో నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటించారు.ఎన్నికల హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణను దివాలా తీసిన రాష్ట్రంగా చిత్రించడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే మానుకోవాలని కేటీఆర్ హితవు పలికారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందంటూ పదేపదే తప్పుడు చిత్రాన్ని చూపేందుకు చేస్తున్న ప్రయత్నాలు, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఆర్థిక సూచీల సాక్షిగా పూర్తిగా బట్టబయలు అయ్యాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనలో సృష్టించబడిన బలమైన ఆర్థిక పునాదిపై నిర్మితమైన రాష్ట్రం తెలంగాణ అని ప్రపంచ బ్యాంక్ గుర్తింపు మరోసారి నిరూపించిందని కేటీఆర్ నొక్కిచెప్పారు. దార్శనికత, పనితీరుతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ప్రభుత్వానికి, తప్పుడు ప్రచారాలతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని చూస్తున్న ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసం తెలంగాణ ప్రజలకు పూర్తి స్థాయిలో తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

# అందుబాటులోకి రానున్న కోచ్ ఫ్యాక్టరీ

**వరంగల్ :** హనుమకొండ జిల్లా కాజీపేట మండలం అయోధ్యపురంలో నూతనంగా నిర్మించిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ ఫ్యాక్టరీలో అతి త్వరలోనే ఉత్పత్తి పనులను ప్రారంభిస్తామని, భవిష్యత్తులో దేశ అవసరాలకు తగ్గట్టుగా సరికొత్త నూతన తరం కోచ్‌లను ఇక్కడే తయారు చేస్తామని రైల్వే బోర్డు ఛైర్మన్, సీఈవో సతీశ్ కుమార్ స్పష్టం చేశారు. అయోధ్యపురంలోని రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ ప్రాంగణమంతా కలియతిరిగిన ఉన్నతాధికారుల బృందానికి, నిర్మాణ ప్రగతి, షెడ్ల ఏర్పాటు, మౌలిక వసతుల కల్పనపై అధికారులు రైల్వే బోర్డు ఛైర్మన్‌కు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పూర్తి స్థాయి వివరాలను వివరించారు.అనంతరం సతీశ్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ.. కాజీపేట ఆర్ఎంయూలో విభిన్న రకాల రైల్వే కోచ్‌ల తయారీకి, వ్యాగన్ల మరమ్మతులకు అవసరమైన అన్ని రకాల అత్యాధునిక భారీ యంత్రాలు, సాంకేతిక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక యువతకు లభించే ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై



తాము ప్రత్యేక దృష్టి సారించామని దీనిపై స్థానిక అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశీయంగా రైల్వే మౌలిక సదుపాయాల బలోపేతంలో కాజీపేట యూనిట్ భవిష్యత్తులో కీలక పాత్ర పోషించనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ పర్యటనలో భాగంగా సౌత్, నార్త్ ఇండియాలను అనుసంధానించే కీలక జంక్షన్ అయిన కాజీపేట రైల్వేస్టేషన్‌ను కూడా సతీశ్‌కుమార్ సందర్శించారు. అక్కడ ప్రయాణికులకు అందుబాటులో ఉన్న కనీస వసతులు, ప్లాట్‌ఫారాల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమృత్‌భారత్ పథకం కింద ఈ స్టేషన్‌లో జరుగుతోన్న ఆధునీకరణ పనులు, ప్రపంచ స్థాయి సౌకర్యాల కల్పన, నూతన భవన నిర్మాణ పురోగతిని ఆయన క్షుణ్ణంగా సమీక్షించి, పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.చివరగా, సికింద్రాబాద్ పరిధిలోని ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీరింగ్, టెలీకమ్యూనికేషన్స్‌ను సందర్శించిన రైల్వే బోర్డు ఛైర్మన్, భారతీయ రైల్వేల భద్రతలో అత్యంత విప్లవాత్మక మార్పుగా భావిస్తున్న యాంటీ కొలిజన్ సిస్టమ్ కవచ్ 4.0 అమలు తీరును పరిశీలించారు. రైళ్ల ఢీకొట్టుకునే ప్రమాదాలను నివారించే ఈ స్వదేశీ సాంకేతికత పనితీరును, దాని లేటెస్ట్ వర్షన్ సిగ్నలింగ్ నైపుణ్యాలను ప్రత్యక్షంగా ల్యాబ్‌లలో పరిశీలించి, క్షేత్రస్థాయిలో దీని విస్తరణపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాల నిఘా అత్యంత కీలకం

### కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ :** కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలో 21 నూతన సీసీ కెమెరాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్‌కమిషనరేట్ వ్యాప్తంగా మరో 700 కెమెరాల ఏర్పాటు లక్ష్యం. యువత డ్రగ్స్, సైబర్ గేమింగ్ అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సాధించాలి. రోడ్డు ప్రమాద బాధితులను కాపాడితే 'రహవీర్' పథకం ద్వారా రూ.25 వేల బహుమతితిమ్మాపూర్ సర్కిల్ గన్నేరువరం:శాంతిభద్రతల పరిరక్షణలో మరియు నేరాల నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ముఖ్యంగా సీసీటీవీ కెమెరాల పాత్ర అత్యంత కీలకమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఖాసీంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన 9 సీసీ కెమెరాలను, పరువెల్ల గ్రామంలోని 8 సీసీ కెమెరాలను, గునుకుల కొండాపూర్ గ్రామంలో 4 కెమెరాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు.అనంతరం గన్నేరువరం పోలీసుల ఆధ్వర్యంలో ఖాసీంపేటలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సీపీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఖాసీంపేటలో విద్యార్థులు, ప్రజలతో ఏర్పాటు చేసిన విస్తృత అవగాహన సదస్సులో సీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయకుమార్, తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్,గన్నేరువరం ఎస్సై ఆవుల నరేందర్ రెడ్డిలతో పాటు స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ వార్....

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి గోదావరి ఉరకలెత్తుతోంది. అయితే, ఈసారి నదిలో ప్రవహిస్తున్న వరద నీటి కంటే, కాళేశ్వరం ప్రాజెక్టు చుట్టూ సాగుతున్న రాజకీయ వేడే ఎక్కువగా కనిపిస్తోంది. గోదావరిలో నీరు పుష్కలంగా ఉన్న తరుణంలో మోటార్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోయాలని ప్రతిపక్ష బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుంటే.. ఇప్పుడు గనుక పంపులు ఆన్ చేస్తే ప్రాజెక్టు బ్యారేజీలే కుప్పకూలుతాయని అధికార కాంగ్రెస్ హెచ్చరిస్తోంది. ఈ ప్రచార యుద్ధం వెనుక అసలు నిజాలేంటి? సాంకేతిక నివేదికలు ఏం చెబుతున్నాయి?బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుల ప్రధాన వాదన ప్రకారం.. కాళేశ్వరం ప్రాజెక్టులోని పంప్ హౌస్‌లు, బాహుబలి మోటార్లు అన్నీ సురక్షితంగా ఉన్నాయి. కేవలం కొన్ని బ్యారేజీల పిల్లర్లు మాత్రమే దెబ్బతిన్నాయి. వరద నీరు వృథాగా సముద్రం పాలు కాకుండా, పంపింగ్ సిస్టమ్‌ను తక్షణమే ఉపయోగించి మిడ్ మానేరు, లోయర్ మానేరు వంటి ప్రధాన రిజర్వాయర్లను నింపాలని వారు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. గత ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే భయంతో, కావాలనే పొలిటికల్ మైలేజ్ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ఒక వ్యర్థ కట్టడంగా చిత్రించేందుకు కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు సోషల్ మీడియా వేదికగా తీవ్ర ఆరోపణలు గుప్పిస్తున్నాయి.బీఆర్ఎస్ ఆరోపణలను కాంగ్రెస్ ప్రభుత్వం సాంకేతిక ఆధారాలతో తిప్పికొడుతోంది. పంప్ హౌస్‌లు బాగున్నాయన్నది నిజమే కావొచ్చు, కానీ వాటికి నీటిని అందించాల్సిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల పునాదులు కదిలిపోయాయన్నది నగ్న సత్యమని ప్రభుత్వం గుర్తు చేస్తోంది. దీనికి జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన గైడ్‌లైన్స్, మధ్యంతర నివేదికలను చూపిస్తోంది.గత ఏడాది మేడిగడ్డ బ్యారేజ్ పిల్లర్లు కుంగిపోవడం, అన్నారం బ్యారేజీలో ఊటలు రావడం వంటి తీవ్రమైన ఘటనల తర్వాత ఎన్డీఎస్ఏ నిపుణుల కమిటీ రంగంలోకి దిగింది. పూర్తిస్థాయిలో మరమ్మతులు జరగకుండా, పునాదుల కింద గ్రౌటింగ్ పూర్తికాకుండా బ్యారేజీలలో నీటిని నిల్వ ఉంచడం అత్యంత ప్రమాదకరమని ఆ కమిటీ స్పష్టం చేసింది. ఒకవేళ బలవంతంగా నీటిని నిల్వ ఉంచితే ఏర్పడే 'హైడ్రోస్టాటిక్ ప్రెజర్' కారణంగా మిగిలిన పిల్లర్లు కూడా కొట్టుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించింది. బ్యారేజీలో నీరు నిలిస్తేనే పంపుల ద్వారా ఎత్తిపోయడం సాధ్యమవుతుంది. కాబట్టి, పునాదులే కదిలిన చోట నీటిని నిల్వ చేసి, పంపింగ్ చేయాలని చూడడం ఆత్మహత్యాసదృశ్యమేనని అధికార పక్షం వాదిస్తోంది.ఈ ప్రచార యుద్ధానికి తెరదించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షానికి ఒక బహిరంగ సవాల్ విసిరారు. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ లోపాలు, అడ్డగోలు ఖర్చులు, ప్రస్తుత దుస్థితిపై అసెంబ్లీ వేదికగా సుదీర్ఘమైన లైవ్ చర్చకు రావాలని సవాల్ చేశారు. జ్యుడీషియల్ ఎంక్వైరీ వివరాలు, సాంకేతిక తప్పిదాలను ప్రజల ముందు ఉంచి.. రీ-డిజైనింగ్ పేరిట జరిగిన వేల కోట్ల రూపాయల వ్యయం వెనుక ఉన్న అసలు నిజాలను నిరూపించాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.ఈ సవాల్‌పై హరీష్ రావు సానుకూలంగానే స్పందించినప్పటికీ, గతంలో కాళేశ్వరంపై జరిగిన లఘు చర్చలకు గులాబీ బాస్ కేసీఆర్ హాజరుకాలేదు. ఒకవేళ ఈసారి అసెంబ్లీలో గనుక పూర్తిస్థాయి పోరు జరిగితే, అది ఉభయ పార్టీలకు ప్రతిష్టాత్మకమైన 'చావో రేవో' లాంటి పరిస్థితిగా మారుతుంది. తాము నిర్మించిన ప్రాజెక్టును కాంగ్రెస్ చేతకానితనంతోనే వదిలేసిందని నిరూపించాలని బీఆర్ఎస్.. లేదు ఇది కేవలం 'కమీషన్ల స్కామ్' మాత్రమేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ భావిస్తున్నాయి.సోషల్ మీడియా వేదికగా సాగే ట్వీట్లు, కౌంటర్ ట్వీట్ల పొలిటికల్ డ్రామా వల్ల తెలంగాణ రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదు. అసెంబ్లీ సాక్షిగా, నిపుణుల సమక్షంలో పారదర్శకమైన చర్చ జరిగి, ఎన్డీఎస్ఏ నివేదికలోని సాంకేతిక అంశాలు ప్రజల ముందుకు వచ్చినప్పుడే.. వేల కోట్లతో నిర్మించిన ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు భవిష్యత్తుపై ఒక స్పష్టత వస్తుంది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స

**హుజురాబాద్ : జూలై 10** హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం అరుదైన శస్త్ర చికిత్స చేసి కణితి తొలగించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణిగుంట్ల కొమరమ్మ అనే మహిళ గత కొన్ని రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. చికిత్స కోసం గత రెండు రోజుల క్రితం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారు.

## రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం.

### ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం

**గోదావరిఖని :** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టినటువంటి రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలలను నాలుగు వేలకు కుదించాలనే ఆలోచనను మానుకోవాలని,విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రెండు జతల యూనిఫామ్స్, పాఠ్య పుస్తకాలను అందించాలని, మధ్యాహ్నం భోజన పథకానికి నిధులు పెంచి అక్షయపాత్ర, ఇస్కాన్, మన్న సంస్థలకు కాకుండా మహిళా సంఘాలకు అప్పగించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్ లెక్చరర్ మరియు ఎంఈఓ ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని ,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేసి జిఓ నెంబర్ 7, 8 ,9 లను రద్దు చేయాలని, ఇంటర్ కళాశాలలకు మధ్యాహ్నం భోజన పథకాన్ని తక్షణమే ప్రారంభించి నిధులు కేటాయించాలని ,అద్దె భవనాలలో నడుస్తున్న పాఠశాలలు హాస్టల్స్ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రతి పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసి ఆధునాతన భవనాలు నిర్మించాలని, విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి బడి బస్సులు నడపాలని ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని, ప్రతి పాఠశాలకు కరెంటు ,ఇంటర్నెట్ త్రాగునీరు ,వంట షెడ్లు, మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని, విద్యాసంస్థలలో ర్యాగింగ్ నిరోధక, డ్రగ్స్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని, విద్యాహక్కు చట్టం అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాల ఎన్నికలు నిర్వహించాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేసి ఐదు లక్షల విద్య భరోసా కార్డులు, ఉచిత లాప్టాప్ లు అందించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరల పార్టీ పుస్తకాలను విక్రయిస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని, నూతన జాతీయ విద్యా విధానం 2020 తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని వామపక్ష విద్యార్థి సంఘాలు ఇచ్చినటువంటి పిలుపుకు సహకరించిన ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు ఆయన తెలియజేశారు.

# వడివడిగా మూసి ప్రక్షాళన అడుగులు

**హైదరాబాద్ :** హైదరాబాద్ రూపురేఖలను మార్చే ప్రతిష్ఠాత్మక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టు తొలి విడత పనుల కోసం రూ. 7,345.12 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులలో ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ. 4,500 కోట్ల రుణం తీసుకోనుండగా.. మిగిలిన రూ. 2,845.12 కోట్లను రాష్ట్ర ప్రభుత్వమే గ్రాంట్ రూపంలో భరించనుంది. ఈ బడ్జెట్‌లో భూసేకరణ ఖర్చులను మినహాయించారు. ఈ పనులను ఈపీసీ విధానంలో చేపట్టనున్నారు. హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ నగరాల సరసన నిలిపేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. ఈ మెగా ప్రాజెక్టు పరిధిలోని ప్రాధాన్యతా ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ రూ. 7,345.12 కోట్ల భారీ బడ్జెట్‌కు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సుదీర్ఘ కాలంగా ప్రతిపాదనల దశలో ఉన్న మూసీ సుందరీకరణ, పునరుజ్జీవన పనులు త్వరలోనే క్షేత్రస్థాయిలో వేగవంతం కానున్నాయి. అయితే, ఈ కేటాయించిన నిధులలో కేవలం అభివృద్ధి పనుల వ్యయం మాత్రమే ఉందని భూసేకరణ ఖర్చులను ఇందులో చేర్చలేదని అధికారులు స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించిన నిధులను ప్రభుత్వం విడిగా కేటాయించనుంది. ఈ భారీ ప్రాజెక్టు మొదటి విడతలో భాగంగా జోన్-1ం, జోన్-1ః పరిధిలోని ప్రాంతాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నారు. జోన్-1ం కింద హిమాయత్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న నదీ తీరాన్ని, అలాగే జోన్-1ః కింద ఉస్మాన్‌సాగర్ నుంచి బాపూఘాట్ వరకు ఉన్న పరివాహక ప్రాంతాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. నదిలోకి మురుగునీరు చేరకుండా అడ్డుకట్ట వేయడం, నదీ తీరాల వెంబడి పచ్చదనం పెంపొందించడం, పర్యాటక ప్రాంతాలుగా మలచడం, అవసరమైన మౌలిక వసతుల కల్పన ఈ పనుల్లో ప్రధాన



భాగం కానున్నాయి. హైదరాబాదీయులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా ఈ జోన్లను ముస్తాబు చేయనున్నారు. ఈ మెగా ప్రాజెక్టుకు అవసరమయ్యే భారీ ఆర్థిక వనరులను సమకూర్చుకునేందుకు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. మొత్తం రూ. 7,345.12 కోట్ల అంచనా వ్యయంలో సింహభాగాన్ని అంతర్జాతీయ సంస్థల నుంచి సేకరిస్తోంది. దీని కోసం ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ నుంచి రూ. 4,500 కోట్ల భారీ రుణాన్ని తీసుకోనున్నారు. ఈ మేరకు సంప్రదింపులు తుది దశకు చేరాయి. ఇక మిగిలిన రూ. 2,845.12 కోట్ల నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బడ్జెట్ నుంచి గ్రాంట్ రూపంలో స్వయంగా భరించనుంది. ఈ నిధుల సమీకరణతో ప్రాజెక్టుకు ఎలాంటి ఆర్థిక అడ్డంకులు లేకుండా పనులు సాఫీగా సాగడానికి మార్గం సుగమమైంది. ప్రాజెక్టు నిర్మాణంలో పారదర్శకత, వేగం పెంచేందుకు గాను ఈ పనులను పూర్తిగా ఈపీసీ మోడ్‌లో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విధానం వల్ల కాంట్రాక్ట్ పొందిన సంస్థే డిజైనింగ్, మెటీరియల్ సేకరణ, నిర్మాణ బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీతో పాటు అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం సంయుక్తంగా ఈ పనుల టెండర్లు, తదుపరి చర్యలను పర్యవేక్షించనున్నాయి. రాబోయే రోజుల్లో మూసీ నది సరికొత్త రూపురేఖలతో హైదరాబాద్‌కే ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది.

# కవిత టార్గెట్ కేటీఆర్...

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో మరోసారి పెను సంచలనం రేగింది. బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం, దాని అనుబంధ సోషల్ మీడియా వైఖరిపై టీఆర్ఎస్ చీఫ్ కవిత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గులాబీ పార్టీ ఖాతాలో ఉన్న రూ. 1400 కోట్ల భారీ నిధుల వెనుక క్విడ్ ప్రో కో అవినీతి దాగి ఉందంటూ ఆమె చేసిన ఆరోపణలు ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఈ సొమ్మును తక్షణమే తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నడూ వ్యక్తిగత విమర్శలకు పోలేదని స్పష్టం చేస్తూనే, బీఆర్ఎస్ విధానాలపై విమర్శల పర్వాన్ని ఎక్కుపెట్టారు. తాను మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరుకుంటానంటూ కొందరు పనిగట్టుకుని చేస్తున్న ప్రచారాన్ని కవిత పూర్తిగా ఖండించారు. "నా కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు" అని ఆమె తేల్చి చెప్పారు. ఒక మహిళ ఒంటరిగా ప్రజాబలంతో ముందుకు సాగుతుంటే ఓర్వలేక, కాంగ్రెస్, బీజేపీలతో చేతులు కలిపి తన ప్రజా పోరాటాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. చివరికి టీఆర్ఎస్ అనే పేరు కూడా తనకు దక్కకుండా చేసేందుకు ఏకంగా ఎన్నికల సంఘానికి వెయ్యికి పైగా ఫిర్యాదులు పంపడం బీఆర్ఎస్ భయాందోళనలకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలను టార్గెట్ చేస్తూ కవిత ఘాటు విమర్శలు చేశారు. కాళేశ్వరం అవినీతిలో అనకొండ లాంటి హరీశ్‌రావును బీఆర్ఎస్ ఇంకా ముందు పెట్టడం చూస్తుంటే, ఆ పార్టీ భవిష్యత్తు శూన్యమని అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. అలాగే కేటీఆర్ తన మిత్రుడు ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌కు క్విడ్ ప్రో కో పద్ధతిలో అక్రమ పర్మిషన్లు ఇచ్చారని, ఇటీవల రూ. 188 కోట్లు వెచ్చించి 'పయనీర్' అనే ఇంగ్లీష్ పేపర్‌ను కొనుగోలు చేశారని ఆరోపించారు. డబ్బు బలంతో మీడియా, సోషల్ మీడియాలను గుప్పిట్లో పెట్టుకుని, తమ వార్తలు బయటకు రాకుండా గుంటనక్కల్లా ఫోన్లు చేయిస్తూ అడ్డుకుంటున్నారని



ఆగ్రహం వ్యక్తం చేశారు. జోడెద్దుల్లా పార్టీని నడపాల్సిన వారే బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ శ్రేణులు తల్లి, చెల్లె అనే కనీస సభ్యత మరచి ఇష్టానుసారంగా ట్రోలింగ్ చేస్తున్నారంటూ కవిత తీవ్రంగా ఫైర్ అయ్యారు. "సభ్యత మరిచి తిడితే ఊరుకునేందుకు ఇది ఆంధ్రా కాదు, కాళ్లు విరగొట్టి చేతుల్లో పెడతాం బిడ్డా" అంటూ ఘాటుగా హెచ్చరించారు. మరోవైపు ఫినిక్స్ సంస్థకు రూ. 80 వేల కోట్ల విలువైన భూములను కట్టబెట్టారని, అటవీ శాఖ పెట్టిన కేసులను కూడా పక్కనబెట్టేశారని ఆరోపించారు. అవినీతి విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కిటికీలు తెరిస్తే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా తలుపులు తెరిచిందని విమర్శించారు. కేవలం సీఎంపై కోపంతోనే కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయడం లేదని, చిన్న రాళ్ల కట్ట కడితే నీటిని వాడుకోవచ్చని సూచించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో చిన్న కాంట్రాక్టర్లు, స్కూల్ యాజమాన్యాలు ఎంతో త్యాగం చేశాయని, తాను బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు కూడా కార్మికులు, ఉద్యమకారుల పక్షాన నిలబడి కొట్లాడానని కవిత గుర్తు చేసుకున్నారు. కానీ వారికి అక్కడ అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు అప్పనంగా అప్పగించిన భూములన్నింటిపై ఖచ్చితంగా రివ్యూ జరిపి, అవినీతి సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 20వ తేదీ నుంచి నిరవధిక దీక్షకు దిగుతున్నట్లు ప్రకటించి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రజా అజెండా లేదని తేల్చి చెప్పారు.

## రైతుభరోసా ఇచ్చిన ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడి చిత్రపటాలకు పాలాభిషేకం

**జయశంకర్ భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ కలిసి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ రైతు భరోసా నిధులను విడుదల చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ రైతు పక్షపాత వైఖరికి నిదర్శనమని అన్నారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి రైతు కుటుంబానికి అండగా నిలవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం మాటలు కాదు చేతలు చూపిస్తోందన్నారు. రైతు భరోసా నిధుల విడుదలతో రైతులకు సాగు పనుల్లో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ లకు జిల్లా కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈ పాలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టౌన్ ప్రెసిడెంట్ ఇస్లావ దేవాన్, గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, దండు రమేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భువన సుందర్, పథకాన్ని సమ్మయ్య, వెంకీ యాదవ్, ఒరము సమ్మన్న, మున్సిపల్ చైర్మన్ బుర్ర, వైస్ చైర్మన్ అంబాల శీను, పృథ్వీ,



కురుమల శీను, టౌన్ ప్రెసిడెంట్ కడారి మాలతి, లక్ష్మి, నసుయ్ ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ప్రెసిడెంట్ మట్టేవాడ సురేష్, అప్పన్ కిషన్, రామ్ చరణ్, ముంజల రవి, పరమేశ్వరి, కిషోర్, అఖిల్, రాజు, ప్రజాప్రతినిధులు, రైతులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత పథకాలకు కోర్టు బ్రేక్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'కల్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలు ఇప్పుడు న్యాయపరమైన చిక్కుల్లో పడ్డాయి. నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఈ పథకాల చట్టబద్ధతపై తెలంగాణ హైకోర్టు తీవ్ర సందేహాలను, అభ్యంతరాలను వ్యక్తం చేసింది. అసెంబ్లీ ఆమోదం లేకుండా, కేవలం ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా వందల, వేల కోట్ల ప్రజాధనాన్ని ఏ విధంగా పంపిణీ చేస్తారని న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. శ్రవణ్ కుమార్ నిలదీశారు. ఈ వ్యవహారంపై పూర్తి వివరాలతో కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ నోటీసులు జారీ చేశారు. న్యాయవాది విజయ్ గోపాల్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ ఆధారంగా ఈ విచారణ సాగింది. చట్టసభ ఆమోదం లేకుండా కేవలం 8 జీవోల ఆధారంగా ప్రజాధనాన్ని ఉచిత పథకాలకు మళ్లించడం రాజ్యాంగ విరుద్ధమని పిటిషనర్ కోర్టుకు నివేదించారు. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 245, 246ల ఉల్లంఘన కిందికే వస్తుందని వాదించారు. చట్టపరమైన నిబంధనలు, శాసనసభ పర్యవేక్షణ లేకుండా ఇంత పెద్ద ఎత్తున నిధులను కేటాయించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని పేర్కొంటూ, ఈ పథకాలకు సంబంధించిన జీవోలను రద్దు చేయాలని కోరారు. ఈ పిటిషన్ విచారణ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వ ప్రాధాన్యతలపై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఒకవైపు రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతోందని, నిధుల సమీకరణ కోసం ప్రభుత్వ భూములను విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని కోర్టు గుర్తు చేసింది. మరోవైపు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు సకాలంలో అందడం లేదని, కాంట్రాక్టర్ల బిల్లులు, భూసేకరణకు సంబంధించిన పరిహారాలు భారీగా పెండింగ్‌లో ఉన్నాయని న్యాయస్థానం ఎత్తిచూపింది. రాష్ట్రం అప్పుల్లో ఉండి, కనీస చెల్లింపులు చేయలేని పరిస్థితుల్లో ఈ ఉచిత పథకాలను ఎవరు అడిగారు?" అని కోర్టు ఘాటుగా ప్రశ్నించింది. ప్రభుత్వం వద్ద అదనపు నిధులు, మిగులు బడ్జెట్ ఉంటే సంక్షేమ పథకాలు లేదా ఉచితాలు ఇవ్వడంలో తప్పు లేదని, కానీ ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో చెల్లింపుల విషయంలో ప్రభుత్వానికి సరైన ప్రాధాన్యత ఉండాలని కోర్టు హితవు పలికింది. 2014లో ప్రారంభమైన ఈ పథకాల కింద ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 13,484 కోట్లు ఖర్చు చేసినట్లు పిటిషనర్ కోర్టు దృష్టికి తెచ్చారు. ఇంత భారీ మొత్తాన్ని వెచ్చిస్తున్నప్పటికీ, పర్యవేక్షణ లోపం వల్ల అనర్హుల చేతుల్లోకి నిధులు వెళు తున్నాయని ఆరోపించారు. కాగ్ నివేదికల ప్రకారం.. సుమారు రూ. 90 కోట్లు అనర్హుల పాలయ్యాయని కోర్టుకు సమర్పించిన నివేదికల్లో పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వ తరఫున వాదనలు వినిపించిన అదనపు అడ్వకేట్ జనరల్ ఇమ్రాన్ ఖాన్ ఈ వాదనలను తోసిపుచ్చారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచే సామాజిక బాధ్యతతోనే ప్రభుత్వం ఈ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి స్థిరంగానే ఉందని, పేదల సంక్షేమాన్ని విస్మరించలేమని కోర్టుకు తెలిపారు. ఇరుపక్షాల వాదనలను విన్న హైకోర్టు, ఈ పథకాలపై తక్షణ స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. అయితే, దీనిపై సమగ్ర వివరణ ఇవ్వడానికి ప్రభుత్వానికి నాలుగు వారాల గడువు ఇచ్చింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. ఎన్నికల్లో లబ్ధి పొందడమే లక్ష్యంగా రాజకీయ పార్టీలు ఉచిత పథకాలను ఎరగా వేస్తున్నాయనే విమర్శలు వ్యూహాత్మకంగా వినిపిస్తున్న తరుణంలో, హైకోర్టు ఈ అంశాన్ని చట్టబద్ధత కోణంలో ప్రశ్నించడం అత్యంత ప్రాధాన్యతను సంతరింపజేసుకుంది. మరి ప్రభుత్వం చట్టసభ ఆమోదం అంశంపై న్యాయస్థానానికి ఎలాంటి వివరణ ఇస్తుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

## ప్రభుత్వ కళాశాలలో వనమహోత్సవం.

**జయశంకర్ భూపాలపల్లి.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి. రమేష్ ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ కళాశాల ప్రిన్సిపల్ నరసయ్య ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని రక్షించడంలో మొక్కలు ప్రముఖ పాత్ర వహిస్తాయి విద్యార్థులు ప్రతి ఒక్కరూ మీ ఇంటిలో మొక్కలు నాటించాలి వాటిని పరిరక్షించాలి మన తోటి వారితో కూడా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని బాధ్యతలు తీసుకోవాలి మొక్కలు అనేవి మానవ జీవితంలో ఎన్నో రకాలుగా ఉపయోగపడుతున్నాయి సమాజంలో అభివృద్ధి పేరు మీద మొక్కలను అడవులను నరికి వేయడం జరుగుతుంది ఒక మొక్కను తీసేసినప్పుడు పది మొక్కలు నాటాలి పరిరక్షించాలి వాటిని పెంచాలి అని నినాదాన్ని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని సమాజంలోని ప్రజలకు సూచించాలి అని మొక్కలనేవి ప్రపంచ ఊపిరితిత్తులుగా పరిగణించబడతాయి అవి వాతావరణం లో కార్బన్డయాక్సైడ్ స్వీకరించి ఆక్సిజన్ విడుదల చేసి పర్యావరణంలో వర్షాలు కురవడానికి వాతావరణం సమతుల్యత ఉంచడానికి మొక్కలు ఎంతగానో ఉపయోగపడతాయి అని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరసయ్య ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రసాద్. అబ్దుల్ గని. సమ్మయ్య .సదాశివ్ . సదానందం . సంధ్య . శ్వేత రమాదేవి . కర్ణ ప్రకాష్ . మహేష్ శ్రీనివాస్ . సనత్ కుమార్ . సునీల్. ఔూ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి. రమేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## వెదురు మొక్కల పెంపకంపై అవగాహన.

**జయశంకర్ భూపాలపల్లి.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో వెదురు మొక్కల పెంపకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఐకేపీ ఏపీఎం రాజన్న, సీసీ శశికాంత్ మాట్లాడుతూ.. రైతులు 15 గుంటల భూమిలో సుమారు 60 వెదురు మొక్కలను నాటి మంచి ఆదాయం పొందవచ్చని తెలిపారు. వెదురు మొక్కలు మూడు సంవత్సరాల్లో కోతకు సిద్ధమవుతాయని, ప్రతి సంవత్సరం నిర్వహణ ఖర్చుగా 15 గుంటలకు రూ. 15,000 చొప్పున అందించనున్నట్లు వివరించారు. కోతకు వచ్చిన వెదురు ద్వారా రైతులకు సంవత్సరానికి సుమారు రూ. 50 వేల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.48 లక్షల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**గ్రామీణాభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే గండ్ర**

**జయశంకర్ భూపాలపల్లి.** భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూపాలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు రూ. 48 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. పంబపూర్‌లో రూ. 9 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, గొల్లబుద్ధారంలో రూ. 9 లక్షలతో నిర్మించిన అదనపు తరగతి గదులను, శ్యామ్‌నగర్‌లో రూ. 10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, మొరంచపల్లి గ్రామంలో లో రూ. 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గ్రామాల్లో రవాణా సౌకర్యాల మెరుగుదలతో పాటు రైతులు తమ పొలాలకు సులభంగా చేరుకునేలా నాణ్యమైన రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధి, పరిశుభ్రతే రాష్ట్ర అభివృద్ధికి పునాదులని పేర్కొంటూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పారదర్శకంగా, నాణ్యతతో అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## తెలంగాణ పోలీస్ మీట్ స్పోర్ట్స్‌లో రాణించిన శ్రీలత....

**మూడు పతకాలు సాధింపు...**

**కమాన్ పూర్ :** ఆమె పాల్గొంటే చాలు పతకం రావాల్సిందే. హైదరాబాద్ లోని మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలో ఈనెల 7 నుండి 9 వరకు జరిగిన ఐదవ తెలంగాణ పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ లో కమాన్ పూర్ పోలీస్ స్టేషన్ లో మహిళ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న కూరపాటి శ్రీలత మూడు పతకాలను సాధించింది. ఇందులో కాళేశ్వరం జోన్ నుండి రామగుండం కమిషనరేట్ గోదావరిఖని టూ టౌన్ పరిధిలోగల కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న కూరపాటి శ్రీలత యోగ ట్రెడిషనల్ లో గోల్డ్ మెడల్ ,యోగ ఆర్టిస్ట్ సింగిల్ లో సిల్వర్ మెడల్, యోగ రిత్విక్ పేర్ లో బ్రాంజ్ మెడల్, అలాగే యోగా ఆర్టిస్ట్ ఫెయిర్ మరొక బ్రాండ్ మెడల్ సాధించారు. ఇందులో కాళేశ్వరం జోన్ రాజన్న సిరిసిల్ల జోన్ భద్రాద్రి కొత్తగూడెం బాసర జోన్ యాదాద్రి జోన్ చార్మినార్ జోన్ జోగులాంబ జోన్ నుండి పోలీస్ క్రీడాకారులు పాల్గొన్నారు. పతకాలు సాధించిన వారికి మల్కాజ్గిరి పోలీస్ అధికారులు మెడల్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సుకుమారి వెనకున్న రహస్యం

తిరువీర్, ఐశ్వర్య రాజేష్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'ఓ..సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మహేశ్వర్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ నెల 17న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం థియేట్రికల్ ట్రైలర్‌ని అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి లాంచ్ చేశారు. కథానాయిక దామినికి ఊరంతా భయపడుతుంటారు. అందుక్కారణం..ఆమెను ఎవరైనా తాకితే వారికి కరెంట్ షాక్ కొడుతుంది. ఈ రహస్యాన్ని దాచిపెట్టి ఆమెకు హీరోతో పెళ్లి చేస్తారు. ఆ తర్వాత అసలు విషయం తెలిసిన హీరో ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు? వారి దాంపత్యం ఎలా సాగింది? అన్నదే ఈ చిత్ర కథాంశం. పల్లెటూరి నేపథ్యంలో ట్రైలర్ ఆద్యంతం వినోదం, భావోద్వేగాల కలబోతగా సాగింది. మురళీధర్ గౌడ్, విష్ణు ఓయి, ఝాన్సీ, ఆమని తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: భరత్ మంచిరాజు, దర్శకత్వం: భరత్ దర్శన్.

# మళ్లీ షురూ



'వారణాసి' షూటింగ్ పనులు మళ్లీ ఉపందుకున్నాయి. మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'వారణాసి'. ప్రియాంకా చోప్రా పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్‌కు ఇటీవల చిన్న విరామం వచ్చింది. దీంతో కుటుంబంతో కలిసి విదేశాలకు విహార యాత్రకు వెళ్లారు మహేశ్‌బాబు. మరోవైపు తన గత చిత్రాలు (ఆర్ఆర్ఆర్, బాహుబలి, ఈగ, మర్యాద రామన్న) పారిస్‌లో ప్రదర్శితమైన నేపథ్యంలో అక్కడికి వెళ్లారు రాజమౌళి. తాజాగా ఈ ఇద్దరూ హైదరాబాద్ చేరకున్నారని సమాచారం. దీంతో 'వారణాసి' షూటింగ్ మళ్లీ షురూ అయ్యిందని తెలిసింది. ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే ప్రారంభం కానుందట. ఈ షెడ్యూల్‌లో మొదట మహేశ్‌బాబు పాల్గొనరని, ఈ నెల 16 తర్వాత పాల్గొంటారని సమాచారం. ఈ షెడ్యూల్‌లో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఈ షూట్‌లో దాదాపు 3 వేల మంది జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటారని భోగట్టా. కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ నిర్మిస్తున్న ఈ చిత్రం 2027 ఏప్రిల్ 7న రిలీజ్ కానుంది.



# కనకరాజు వచ్చేది ఆరోజే!

వరుణ్‌తేజ్ కథానాయకుడిగా నటిస్తున్న 'కొరియన్ కనకరాజు' చిత్రాన్ని ఆగస్ట్ 7న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఇండియన్–కొరియన్ కల్చర్ కలబోతగా హారర్ కామెడీతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మాతలు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా శుక్రవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో వరుణ్‌తేజ్ ఓ చేతిలో కత్తి, మరో చేతిలో గ్రెనేడ్ పట్టుకొని రఫ్ అండ్ అల్ట్రా‌స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. కొరియన్ గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ కథలో వరుణ్‌తేజ్ పాత్ర కొత్త పంథాలో ఉంటుందని మేకర్స్ తెలిపారు. రితికా నాయక్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, రచన–దర్శకత్వం: మేర్లపాక గాంధీ.



# ప్రమోషనల్ పోస్ట్‌కు పదిలక్షలు?

సినిమాల పరంగా విజయాలు తక్కువే అయినా అచ్చ తెలుగందం శ్రీలీల క్రేజ్ ఏమాత్రం తగ్గడం లేదు. అందుకు యూత్‌లో ఈ భామకున్న ఫాలోయింగ్‌ను కారణంగా చెప్పొచ్చు. చూడముచ్చటైన రూపలావణ్యం, చలాకీ నటనతో ఈ భామ కుర్రకారులో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో ఈ సొగసరి సినిమాల కంటే సోషల్‌మీడియా ద్వారానే భారీగా డబ్బులు సంపాదిస్తున్నట్లు తెలిసింది. శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో 17 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు. ఈ వేదికలో ఒక్క ప్రమోషనల్ పోస్ట్‌కు ఆమె 5 నుంచి 10 లక్షల వరకు ఛార్జ్ చేస్తున్నట్లు తెలిసింది. మొత్తంగా నెలరోజుల్లో దాదాపు 50 లక్షల వరకు ఈ భామ ఆర్జిస్తున్నదని ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో వినిపిస్తున్నది. సోషల్‌మీడియాలో బ్రాండ్ కొలాబరేషన్స్ ద్వారా పెద్ద మొత్తంలో ఆర్జిస్తున్న కథానాయికల్లో శ్రీలీల ఒకరని చెబుతున్నారు. మరి ఈ వార్తల్లో నిజమెంతో తెలియదు కానీ.. ట్రేడ్ వర్గాల్లో మాత్రం బాగా ప్రచారమవుతున్నది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967